# ఆర్గాన్ న్యూస్

VOICE OF DEMOCRACY

తెలుగు దినపత్రిక

సంపుటి :17 సంచిక :135 ఖమ్మం, తెలంగాణ గురువారం 05.06.2025 పేజీలు :12, వెల : 2/-

Circulating to : Hyderabad, Khammam, Warangal, Nalgonda, Karimnagar, Adilabad, Medak and Mahabubnagar



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి "ఆర్గాన్ న్యూస్" ఛానల్, దినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని నియోజకవర్గాల నుంచి రిపోర్టర్లు కావలెను.

పూర్తి వివరాలకు సంప్రదించండి

98481 56178




# విజయోత్సవం.. విషాదం



## ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో అపశృతి

- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి.. 50మందికి గాయాలు
- భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
- కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు
- బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమంలో పెను విషాదం చోటు చేసుకుంది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతిచెందారు. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు భారీగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, దాదాపు 50 మంది గాయపడ్డారు.



### ప్రముఖుల దిగ్భ్రాంతి

తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక ఘటనలో ఘటనలో మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.



### బెంగళూరు ఘటన దురదృష్టకరం

- క్షతగాత్రులకు సిఎం సిద్దరామయ్య పరామర్శ
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సిఎం

02

## నాలుగు సంవత్సరాల్లో

# 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

### మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం

### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం, జూన్ 4 :** ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు.

మిగతా 2 లో

## రాజకీయ దురుద్దేశంతో

# కేసీఆర్‌కు నోటీసులు

- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, జూన్ 4 :** రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు.

మిగతా 2 లో

# 2027లో జనగణన ప్రారంభం

### కేంద్రం వెల్లడి

దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురు చూపులకు తెర పడే సమయం ఆసన్నమైంది. జనగణనకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 2027 మార్చి 1 నుం చి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కుల గణన కూడా నిర్వహిం చనున్నట్లు తెలిపాయి.

10





## ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టం

- ఉద్యోగ సంఘాల ఐకాస సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పదవీ విరమణ వయసు పెంచొద్దన్న సంఘాల నేతలు


02



## ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి
- ఇంటర్ బోర్డు ప్రకటన

03



## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్

03

## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ



- వేములవాడ కోడెల మృతి దారుణం
- ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

04



## మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

04

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

- కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
- గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత





## ముఖ్యమంత్రిని కలిసిన ట్రైనీ ఐఏఎస్‌లు

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో 2024 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో శిక్షణ పొందుతున్న ఐఏఎస్‌లు సౌరభ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కరోలిన్ చింగ్తియన్ మవాయి, కె.ప్రణయ్ కుమార్ తదితరులు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వైస్-ఛైర్‌పర్సన్ శాంతికుమారి ఆధ్వర్యంలో సీఎంని కలిశారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్‌లను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. బాధ్యతల నిర్వహణపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ఇంటెలిజన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, కోర్సు డైరెక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టం

- ఉద్యోగ సంఘాల ఐకాస సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పదవీ విరమణ వయసు పెంచొద్దన్న సంఘాల నేతలు

**హైదరాబాద్:** 'కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్నీ ఒకేసారి చేయలేకపోయాం. ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. గురువారం మంత్రివర్గ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ భట్టి, సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులు సచివాలయంలో బుధవారం ఉద్యోగ సంఘాల ఐకాస నేతలతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ అధికారుల కమిటీ నివేదికను గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఉద్యోగుల డిమాండ్లన్నీ పరిష్కరించాలన్న తపనతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకుపోతున్నామని, అదే సమయంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు 57 సమస్యలను వివరించారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 నుంచి 62కు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, వయసు పెంచొద్దని వారితోపాటు పలువురు నేతలు కోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ సమస్య పరిష్కరించాలని, 33 జిల్లాలకు డీఈఓ పోస్టులు మంజూరు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి కోరారు. 317 జీఓ సమస్యను పరిష్కరించాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్ విన్నవించారు. సమావేశంలో ఐఏఎస్ అధికారుల కమిటీ ఛైర్మన్ నవీన్ మిత్తల్, సభ్యులు లోకేశ్‌కుమార్, కృష్ణ భాస్కర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కాతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ముజీబ్, శ్యామ్, లచ్చిరెడ్డి, సదానందంగౌడ్, చావ రవి, మధుసూదన్‌రెడ్డి, జగదీశ్, హనుమంతురావు, సైదులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈసారి సమావేశంలో రెండు జేఏసీలు ఒకే ఐకాసగా పాల్గొనడం విశేషం.




## గో సంరక్షణ చట్టం అమలుపై హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్:** రాష్ట్రంలో గోవధ, జంతు సంరక్షణ చట్టం అమలుపై వివరణ కోరుతూ హైకోర్టు బుధవారం ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ దిల్లీలోని వరల్డ్ హిందూ ఫెడరేషన్ ఇండియా తరఫున దాని జాతీయ అధ్యక్షుడు ఆషూ మోంగియా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ..గో సంరక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మూడు వినతి పత్రాలు సమర్పించామని, వాటిపై చర్య తీసుకోకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు. గతంలో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడంలేదన్నారు. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ..హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేస్తున్నామని, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయడానికి గడువు కావాలని కోరడంతో న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను ఈనెల 18కి వాయిదా వేశారు.

## 6న లాసెట్

**హైదరాబాద్:** న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 6వ తేదీన లాసెట్ నిర్వహించనున్నారు. ఆరోజు మూడు విడతలుగా పరీక్షలు జరుపుతారు. మొత్తం 57,715 మంది దరఖాస్తు చేసుకున్నారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీకి 41,210 మంది, అయిదేళ్ల ఎల్ఎల్‌బీకి(ఇంటర్ విద్యార్హతతో) 11,695 మంది, ఎల్ఎల్ఎంకు 4,810 మంది హాజరుకానున్నారని కన్వీనర్ ఆచార్య బి.విజయలక్ష్మి తెలిపారు. హాల్‌టికెట్లు వెబ్‌సైట్లో ఉన్నాయని, పరీక్ష ప్రారంభం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని ఆమె స్పష్టంచేశారు.

# బెంగళూరు ఘటన దురదృష్టకరం

- క్షతగాత్రులకు సీఎం సిద్ధరామయ్య పరామర్శ
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సీఎం



**బెంగళూరు, జూన్ 4 :** ఆర్సీబీ విజయోత్సవాల్లో విషాద ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. నగర పోలీస్ కమిషనర్‌తో మాట్లాడానని, ఈ ఘటనలో ఎంతమంది చనిపోయారో ఇప్పుడే చెప్పలేం అన్నారు. అయితే ఇప్పటికే 11మంది చనిపోయారని తెలుస్తోంది . ప్రజలంతా సంయమనంతో ఉండాలి. ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమాన్ని పది నిమిషాల్లోనే ముగించాం. లక్షలాది మంది అభిమానులు వచ్చారు. పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మరోవైపు, చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలో 11మంది మృతిచెందగా.. దాదాపు 50 మంది గాయాలపాలైన విషయం తెలిసిందే. మరోవైపు.. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బౌరింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కర్ణాటక సీఎం సిద్ధరామయ్య పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇక ఈ ఘటనపై డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ స్పందించారు. ఈ ఘటనపై ఆయన ప్రజలను క్షమాపణలు కోరారు. అయితే ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారన్నారు. వారిపై పోలీసులు ఎటువంటి లాఠీ ఛార్జీ చేయలేదని స్పష్టం చేశారు. ఇక ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య ఇంత అని ఆయన చెప్పలేనన్నారు. ఎందుకంటే.. క్షతగాత్రులను వైద్యులు చికిత్స అందిస్తున్నారని.. ఈ నేపథ్యంలో వారిని ప్రశ్నలతో వేధించలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా పోలీసులను మోహరించామని చెప్పారు. కానీ ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇక మంగళవారం జరిగిన ర్యాలీ మాత్రం సజావుగానే సాగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం కేవలం 10 నిమిషాల్లోనే ముగిసిపోయేదన్నారు. కానీ లక్షలాది మంది ఈ ర్యాలీకి విచ్చేశారన్నారు. మరోవైపు ఈ తొక్కిసలాట ఘటనపై ప్రతిపక్ష బీజేపీ.. సిద్దరామయ్య ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు తరలి వస్తారని తెలిసినా.. అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయక పోవడం వల్లే ఈ ఘటన చోటు- చేసుకుందని బీజేపీ నేతలు ఆరోపించారు.

## స్టేడియం తొక్కిసలాటపై బిజెపి దిగ్భ్రాంతి

**ప్రభుత్వ నిర్లక్ష్యమేకారణమని ఆరోపణ**

**బెంగళూరు, జూన్ 4 :** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై యావత్ దేశం యావత్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అంటూ భాజపా ఆరోపించింది. ప్రభుత్వం ప్రజలకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. సరైన ప్రణాళిక లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అందుకే ఈ ఘోరం జరిగింది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించింది. కాగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా అధిక సంఖ్యలో అభిమానులు చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా గేటు--2 నుంచి దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. అదే సమయంలో ఒక్కసారిగా తోపులాట జరగడంతో పెను ప్రమాదం చోటు- చేసుకుంది. ఈ తొక్కిసలాటలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## తొక్కిసలాట దురదృష్టకర ఘటన

**కాంగ్రెస్ చేతకానితనమే కారణం: కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ, జూన్ 4 :** బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించ లేకపోయామని ఆ రాష్ట్ర సీఎం, డిప్యూటీ- సీఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటు-న్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ నేతలపై మీనాక్షి ఆగ్రహం



**హైదరాబాద్:** గ్రామ, మండల, బ్లాక్, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా అధ్యక్షుల నియామకాలకు సంబంధించిన సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం చూపిన నేతలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 30లోగా గ్రామ, మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకాలు పూర్తిచేయాలని ఆమె అన్ని జిల్లాల నేతలను ఆదేశించారు. ఇందుకోసం ప్రతి జిల్లాకు ఇద్దరు చొప్పున నేతలను పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ గతంలో నియమించింది. జిల్లాల వారీగా వారితో బుధవారం గాంధీభవన్‌లో మీనాక్షి ముఖాముఖి మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో నియామకాల కోసం అసలు సమావేశాలే నిర్వహించలేదని తెలియడంతో ఆమె కారణాలను అడిగి తెలుసుకున్నారు.

### క్షేత్ర స్థాయిలో నేతలపై ఫిర్యాదు

క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ నేతలు, కొందరు ఎమ్మెల్యేలు, జిల్లాల నేతలు సహకరించనందునే సమావేశాలు పూర్తిచేయలేకపోయినట్లు పరిశీలకులు ఆమెకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. సీనియర్ నేతలు కొందరు తమను పట్టించుకోవడం లేదని ఆమెకు చెప్పారు. దీంతో అప్పటికప్పుడే ఆమె కొందరు నేతలకు అక్కడి నుంచే ఫోన్ చేసి మండిపడినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల పట్ల ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆమె ప్రశ్నించినట్లు సమాచారం. ఏ ప్రాంతంలో ఎవరు సహకరించకున్నా నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని ఆమె పార్టీ పరిశీలకులకు సూచించారు. ఇకనుంచి ఎంపీటీసీల స్థాయిలో కూడా పార్టీ సమావేశాలు నిర్వహించాలని మీనాక్షి ఆదేశించారు. మరికొందరు నేతలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో భాజపా సర్కార్ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ చేపట్టిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని మీనాక్షి సూచించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పార్టీ గతంలో నియమించిన సమన్వయకర్తలు, పరిశీలకులతో బుధవారం గాంధీభవన్‌లో ఆమె ప్రత్యేకంగా సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి దిశానిర్దేశం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఈ సమీక్ష జరిగింది. రాష్ట్రంలో ఈ కార్యక్రమాల నిర్వహణకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో...

గురువారం నుంచి లోక్‌సభ నియోజకవర్గాలవారీగా కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించనున్నట్లు మీనాక్షి తెలిపారు. ఒక్కో నియోజకవర్గం పరిధిలోని ముఖ్యనేతలంతా రావాలని సమాచారం పంపారు. గురువారం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్‌బీ శుక్రవారం భువనగిరి, నల్గొండ, కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమావేశంకానున్నారు.

## భారాసలో గొడవలు.. రాజకీయ డ్రామా

**: మంత్రి పొన్నం**

**హైదరాబాద్ :** భారాసలో గొడవలు రాజకీయ డ్రామా అని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, వార్తల్లో ఉండటం కోసమే ఆమె కేసీఆర్‌కు లేఖ రాశారని విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పొన్నం మీడియాతో మాట్లాడారు. కేటీఆర్, కవితల పంచాయితీ కాంగ్రెస్‌కు అవసరం లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే శాపనార్థాలు పెట్టడం భారాస నేతలకు పరిపాటిగా మారిందన్నారు. ముఖాముఖి కార్యక్రమం తీరును కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు కొద్దిసేపు పరిశీలించారు.

## మా ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచండి

**మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ వినతి**

**హైదరాబాద్ :** ఇతర విశ్వవిద్యాలయాల ఆచార్యుల మాదిరిగా తమ ఉద్యోగ విరమణ వయసును కూడా 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచాలని తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. డా.జి.శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు డా.బి.విశ్వనాథ్, డా.పవన్ చంద్రారెడ్డి తదితరులు బుధవారం గాంధీభవన్‌లో ఆమెకు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర యూనివర్సిటీల ఆచార్యుల ఉద్యోగ విరమణ వయసు 65 సంవత్సరాలకు పెంచారు కానీ వ్యవసాయ, పశు వైద్య, ఉద్యాన విశ్వవిద్యాలయాల అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయసును పెంచడం లేదని డా.శ్రవణ్‌కుమార్‌రెడ్డి వివరించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని వారికి మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు.

## 'మిగిలిపోయిన జీపీఓ ఉద్యోగాలను భర్తీ చేయాలి'

**హైదరాబాద్ :** గ్రామ పాలనాధికారి(జీపీఓ) ఉద్యోగాలను జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లకు తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జేఏసీ ఛైర్మన్ కోటూరి మానవతారాయ్, సభ్యులు హేమంత్, మహేశ్, నాగార్జున తదితరులు బుధవారం గాంధీభవన్‌లో వారికి వినతిపత్రం సమర్పించారు. జీపీఓ ఉద్యోగాలు పదివేలపైనే ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 3500 ఖాళీలను భర్తీ చేసిందని, 7000 పై చిలుకు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి కోసం దాదాపు 7 లక్షల మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, వారికి న్యాయం చేయాలని మానవతారాయ్ కోరారు. న్యాయం జరిగేలా చూస్తామని మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్ వారికి హామీ ఇచ్చారు.

## విద్యుత్తు ఆదాతో పర్యావరణ పరిరక్షణ

**ప్రజలకు సీఎండీ ముషారఫ్ సూచన**

**హైదరాబాద్:** విద్యుత్తు ఆదా చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ(డిస్కం) సీఎండీ ముషారఫ్ సూచించారు. గురువారం(నేడు) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలంతా విద్యుత్తు ఆదా మీద దృష్టి సారించాలని బుధవారం ఆయన ప్రకటనలో కోరారు. విద్యుత్తు ఎక్కువగా థర్మల్ కేంద్రాల ద్వారా ఉత్పత్తవుతుందని, కరెంటు ఆదాతో కేంద్రాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించినట్లు అవుతుందన్నారు.

## ఆర్టీసీ ఐటీఐ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు

**హైదరాబాద్:** ఆర్టీసీ పరిధిలోని హైదరాబాద్, వరంగల్ ఐటీఐ కళాశాలల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశానికి ఈనెల 21లోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. మోటార్ మెకానిక్ వెహికల్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌ల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నామని, ఎంపికైన విద్యార్థులకు ఆర్టీసీ డిపోల్లో అప్రెంటిస్‌షిప్ సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు హైదరాబాద్‌లోని హకీంపేట, వరంగల్‌లోని ములుగు ఐటీఐ కళాశాలల్లో నేరుగా సంప్రదించాలని సూచించారు.

## 23 వరకు ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు

**హైదరాబాద్:** ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2025-26 ప్రవేశానికి అర్హులైన విద్యార్థినులు ఈనెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. దరఖాస్తుతో పాటు పదోతరగతి మార్కుల మెమో, ఇంటర్‌మార్కుల మెమో, ఈ ఏడాది జనవరి 1 తరువాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ఐదు పాస్‌పోర్టుఫొటోలు జతచేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు గురుకుల వెబ్‌సైట్ లేదా 040-23391598 నంబరును సంప్రదించాలని సూచించారు.

## మీకు ఏఐసీటీఈ అనుమతి ఉందా?

**4 ఎడ్‌టెక్ కంపెనీలకు ఉన్నత విద్యామండలి నోటీసులు**

**హైదరాబాద్:** అనుమతులు లేకుండా...నిబంధనలకు విరుద్ధంగా బీటెక్ ప్రవేశాలు చేపడుతున్నాయని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో నాలుగు ఎడ్‌టెక్ కంపెనీలకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం నోటీసులు జారీ చేసింది. నానక్‌రాంగూడలోని నెక్స్ట్ వేవ్, లీప్ స్టార్ట్, మాదాపూర్‌లోని బైట్ ఎక్సెల్, ఇంటెల్లీపాత్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలకు నోటీసులు జారీ చేసినట్లు విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. పది రోజుల్లో వివరణ పంపాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఏఐసీటీఈ, యూజీసీ అనుమతి ఉందా? ఎన్ని బీటెక్ సీట్లున్నాయి? ఫీజు ఎంత? తదితర మొత్తం 20 ప్రశ్నలతో నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు.

## మైనార్టీల విదేశీ విద్య దరఖాస్తుకు 30 వరకు గడువు

**హైదరాబాద్:** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు సీఎం విదేశీ విద్యా పథకం కింద మైనార్టీ విద్యార్థులు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ యాస్మీన్‌బాషా తెలిపారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ దేశాల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సులు చదవాలనుకున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉపకారవేతనం కింద రూ.20లక్షలు, ప్రయాణ టికెట్ అందిస్తామన్నారు.

## జేఈఈలో హైదరాబాద్ విద్యార్థుల హవా

**హైదరాబాద్:** జేఈఈ అడ్వాన్స్-2025 ఫలితాల్లో హైదరాబాద్‌లోని ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారని ఆ సంస్థ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త ధనుష్ రెడ్డి 74వ ర్యాంకు, సమ్మిత పొలాడి 130వ ర్యాంకు, హర్ష్ ఎస్.గుప్తా 210వ ర్యాంకు, రాఘవన్ ఏపూరి 770వ ర్యాంకు, విశ్వనవదీప్ గుంజె 877వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ర్యాంకర్లను సంస్థ చీఫ్ అకడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ మిశ్రా అభినందించారు.

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగా నికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండే కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయ మన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు.




### కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు

కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిం దని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

## 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్

**హైదరాబాద్, జూన్ 4 :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి -టె-ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.



# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ. 8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ. 6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

# ఢిల్లీలోని పాఠశాల భవనాల నిర్మాణంలో అవినీతి

- మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు
- విచారణకు రావాలని ఎసిబి నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్ 4 :** ఢిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు నమోదైంది. తాజాగా ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ వీరికి సమన్లు జారీ చేసింది. ఈనెల 6న సత్యేందర్, 9న సిసోడియా ఢిల్లీ లోని బ్యూరో కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఆప్ ప్రభుత్వహయాంలో సిసోడియా విద్యాశాఖ మంత్రిగా, సత్యేందర్ జైన్ పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్ (పీడబ్లుడీ ) మంత్రిగా ఉన్నారు. వారి నేతృత్వంలో ఢిల్లీలో 12,748 పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణం తలపెట్టారు. ఈ నిర్మాణంలో రూ. 2 వేల కోట్ల అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 34 మందికి దీని కాంట్రాక్టులు దక్కగా, వారిలో చాలా మందికి ఆప్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తేలింది. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి కాకపోగా, భారీగా ఖర్చు చేశారు. తరగతి గదులను 30 సంవత్సరాలు ఉండేలా కడితే , వాటికి అయిన ఖర్చు మాత్రం చాలా ఎక్కువగా ఉంది. గడువు పక్రియను పాటించకుండా కన్సల్టెంట్లు-, ఆర్కి-టె-క్ట్ లను నియమించుకోవడంతో వ్యయం దాదాపు ఐదు రెట్లు- పెరిగిపోయింది. ఇటీ-వల సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ఇచ్చిన నివేదికలో తరగతి గదుల నిర్మాణ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పేర్కొంది. కొత్త -టె-ండర్లు తీసుకోకపోవడంతో ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 326 కోట్లు- పెరిగిందని రిపోర్టులో తెలిపింది. సిసోడియా, జైన్‌లను విచారించేందుకు మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఏప్రిల్‌లో వీరిపై కేసు నమోదైంది.

# ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి
- ఇంటర్ బోర్డు ప్రకటన

**హైదరాబాద్, జూన్ 4 :** విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియో గించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

# రాహుల్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

## మాజీ ఎంపి విహెచ్ హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 4 :** ఆపరేషన్ సిందూర్‌పై దేశంయావత్తూ మోడీకి అండగా నిలిచినా,ట్రంప్ ఫోన్‌తో మోడీ లొంగిపోవడం దారుణమని మాజీ ఎంపి వి. హనుమంతరావు అన్నారు. ఇదే విషయాన్ని రాహుల్ చెప్పారని, ఆపరేషన్ సిందూర్‌ను ఎక్కడా విమర్శించలేదన్నారు. పెహాల్గాంలో 27 మంది భారతీయులను చంపిన దుర్మార్గం చర్యపై ప్రతి భారతీయుడు చాలా సీరియస్ గా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు అన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలు, ప్రధాని మోడీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. ఆ తర్వాత 9 ఉగ్రవాద స్థావరాల మీద ఆపరేషన్ సిందూర్ చేయడం జరిగిందన్నారు. అమెరికా ప్రెసిడెంట్ మోడీని లొంగిపో అన్నారని.. అమెరికా ఒత్తిడికి లొంగి ఆపరేషన్ సింధూర్ ఆపేశారని ఆరోపించారు. భారత దేశానికి చెందిన ఏ విషయంలో అయినా క్రెడిట్ మన దేశానికే రావాలని.. అమెరికా కి కాదన్నారు. తమకు భారత రక్షణ దళాల మీద అత్యంత గౌరవం ఉందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ కేవలం మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి లొంగి యుద్ధాన్ని ఆపేశారని అన్నట్లు హనుమంతరావు వెల్లడించారు. ఆయన ఎక్కడ కూడా ఆపరేషన్ సిందూర్ ని వ్యతిరేకించలేదని తెలిపారు. ఆర్మీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినపుడు ఏం చేయలేకపోయారన్నారు. ఇపుడు మీ తప్పుకి రాహుల్ గాంధీని ఏజెంట్ అనడం మీ వైఫల్యమని మండిపడ్డారు. అసలు ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చిందే గాంధీ ఫ్యామిలీ... ఆ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాహుల్ గాంధీని అవమానిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

# ట్రావెల్స్ బ్యాగులో మహిళ మృతదేహం

## హత్యచేసి పడేసినట్లు పోలీసుల గుర్తింపు

**మేడ్చల్, జూన్4 :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లి పియస్ పరిధిలో దారుణం చోటు- చేసుకుంది. విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీ నిర్మానుష్య ప్రాంతంలో బ్యాగులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది.. బ్యాగ్ నుంచి దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతురాలు వయసు 25 నుంచి 35 సంవత్సరాలు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ తో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు రంగంలోకి దిగాయి. మృతురాలి ఆచూకీ, హత్య చేసిన వారి వివరాల కోసం దర్యాప్తు చేపడుతున్నారు.

# మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి మృతి

**హైదరాబాద్, జూన్ 4 :** మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి కన్నుమూశారు. గుండెపోటుతో బుధవారం తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం శామీర్‌పేటలో రంగారెడ్డి అంత్యక్రియ నిర్వహించనున్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆయన సన్నిహితులుగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక సారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. రంగారెడ్డి మృతిపట్ల వివిధ పార్టీల నేతలు సంతాపం తెలిపారు.

# తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?

- కాళేశ్వరం ఎక్కడ చూసి కట్టారో డాడీకి లెటర్ రాయాలి
- రాహుల్ దిగజారి మాట్లాడడం మానుకుంటే మంచిది
- బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్, జూన్ 4 :** అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్స్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్ లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతుబంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టి వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్


## ఆస్పత్రి క్యాంటీన్ కాంట్రాక్టర్ తొలగింపు

**హైదరాబాద్, జూన్ 4 :** హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కల్తీ ఆహార పదార్థాల సరఫరాకు కారణమైన ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించి ఆరా తీసారు. ఆస్పత్రిని సందర్శించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు- అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

# పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

## అమర్‌నాథ్ యాత్రకు భారీగా భద్రత

**న్యూఢిల్లీ, జూన్ 4 :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మరణించిన నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం భావిస్తుంది. అలాంటి తరుణంలో అమర్‌నాథ్ యాత్రికుల భద్రత కోసం ఆపరేషన్ శివను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు. ఈ అమర్‌నాథ్ యాత్ర సమయంలో ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత భద్రతను ఏర్పాటు- చేయనున్నారు. దీంతో ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రత చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాప్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు- చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్‌నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.



# మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు– అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముమ్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి.

ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది.ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు  ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది.

కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం.  సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే.  పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

05-06-2025

ఎడిటర్

ఆర్గాన్ నిజం

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

- కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
- గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత



**జోగులాంబ గద్వాల, జూన్ 4 :** ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన –టె–ంట్లు–, కం–టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ– సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం–టె–నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ– పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు– పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

# పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

- వేములవాడ కోడెల మృతి దారుణం
- ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట, జూన్ 4 :** కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయి–ంజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు– చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.


# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

## ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 4 :** తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు– చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు– అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు– మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమించామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు– మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు– 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# బాలు స్వరం వినని లోగిలి లేదేమో

## తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే
## జయంతి సందర్భంగా నివాళి



**నెల్లూరు, జూన్ 4 :** గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మే–రకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత  ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం. వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత.  50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు.  చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ఃశంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించుకున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు. ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మె–రుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు. అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలూది ఓ ప్రత్యేక చరిత్ర.



# కవిత లేఖ వెనక కేసీఆర్ వ్యూహం

## అటెన్షన్ డైవర్ట్ చేయడానికే అన్న కొండా

**హైదరాబాద్, జూన్ 4 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్‌లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్టు అని అన్నారు.  ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు. ఇదే వారి రాజకీయం, అని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్–బీజేపీ కలయికపై వస్తున్న ఊహాగానాలను కొండా ఖండించారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులు బీజేపీ వద్దకు వస్తే గేట్ వద్దే తన్ని తరిమేస్తాం,' అని మండిపడ్డారు. రాజకీయాల్లో సమీకరణాలు మారినా కొన్ని విలువలు మారవని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో సె–టైర్లు వేసిన కొండా.. 'కేసీఆర్‌కు కుటుంబమే ప్రథమం, పార్టీ రెండవది, తెలంగాణ చివరిది,' అని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ అప్పుడే పొత్తు పెట్టుకుందని ఆరోపించారు. మేమైతే కవితను అరెస్ట్ చేశాం. మరి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరినైనా అరెస్ట్ చేశాయా అని సూటిగా ప్రశ్నించారు.



# కేసీఆర్ పాలన నాటి అభివృద్ధి ఏదీ?

## మాజీ మంత్రి వేముల విమర్శలు

**నిజామాబాద్, జూన్ 4 :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్లలె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి  అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమిలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన అభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు.  తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందింది అనడానికి మూడు కొలమానాలు ముఖ్యమని, అవి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ పెరుగుదల, విద్యుత్ వినియోగం అని చెప్పారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యమని అన్నారు. నిత్యం కెసిఆర్‌ను తిట్టిపోయడానికే సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.

# దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూన్ 4 :** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రివర్యులు టి.సి.వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.

### లంచాలు లేకుండా పారదర్శకంగా..

ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు, చెంచులకు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.
జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, నాణ్యమైన ఇల్ల నిర్మాణంపై జిల్లా స్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అవసరమైన శిక్షణ అందించామని, పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందస్తుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటి వరకు 50 ఇండ్లు పూర్తి చేశామని, 500 ఇండ్లు వివిధ దశలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం పురోగతి ఆధారంగా లబ్దిదారుల ఖాతాలో డబ్బులు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 17 వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజాధనం భారీగా ప్రభుత్వం వినియోగిస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో సద్వినియోగం జరిగేలా చూస్తున్నామని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండ్లు మంజూరు చేయడం లేదని అన్నారు. పేదలకు ఇండ్లు మంజూరు చేస్తే వారి జీవితంలో మంచి మార్పు వస్తుందని, అటువంటి అవకాశం మంత్రి వర్యులు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





### గత పథకాలు.. కొత్త పథకాలు..

గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

# ప్రాంతీయం



## దరఖాస్తు చేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సులలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చెలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూ సమస్యలు పరిష్కరి స్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దా ర్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మి దేవి పిల్లి తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

**ముదిగొండ మండలం గోకినెపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ముదిగొండ,మధిర, ఆర్గాన్ న్యూస్, జూన్ 4 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

### మ్యుటేషన్ చేసి రికార్డుల్లో ఎక్కిస్తాం

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

- అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం
- తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పాలేరు, తిరుమలాయపాలెం, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అదనపు కలెక్టర్ ఆరా తీశారు.

### వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. సమయపాలన వైద్యాధికారులు, సిబ్బంది ఖచ్చితంగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని,మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు.ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 8 కోట్ల రూపాయలతో దారేడు గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు
- పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

### ఇచ్చిన హామీ మేరకు అన్నీ అమలు చేస్తున్నాం

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులలో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.

### నిరంతరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, అధికారులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం త్రీ టౌన్, ఆర్గాన్ న్యూస్, జూన్4 :** రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈ-పాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు.స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

ఆర్గాన్ న్యూస్
6
తెలంగాణ
గురువారం
5 జూన్ 2025
www.organnews.in
organ.today@gmail.com
@organnews





## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మల్లు నందినీ విక్రమార్క

**బోనకల్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు తెలకపల్లి వీరయ్య చే నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలకు మంచి నీటిని అందించాలని అన్నారు. గ్రామంలో నూతనంగా వివాహం చేసుకున్న రాహుల్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వ రరావు, ప్రేమ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ విద్యా సంస్థలో చదివే పిల్లలకు మనస్సు పెట్టి ప్రేమ పంచాలి
- మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ చూపెడతారు
- ప్రభుత్వ సంక్షేమ, విద్యాశాఖలో పనిచేస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య పెరుగుదల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, రఘునాథపాలెం, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు వంట సిబ్బంది ప్రేమతో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలం కోయచెలక క్రాస్ రోడ్ వద్ద ఉన్న గురుకులం (శారద కాలేజ్) లో ఖమ్మం జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ పరిధిలో నడిచే నివాస విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. నివాస పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మేలైన పోషకాహారం అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లలకు ప్రేమతో అమ్మలాంటి రుచితో భోజనం వడ్డించాలని అన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడ్డుతారని వివరించారు. మన సొంతబిడ్డల వలే ప్రభుత్వం విద్య సంస్థలో చదువుకునే పిల్లలకు ఎక్కడ రాజీపడకుండా మీ తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. వంట సిబ్బందికి శుభ్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, సమయ పాలన, భోజన నిర్వహణ వ్యవస్థలు, ఆధునిక వంట పద్ధతులు, వంటగదిలో సామగ్రి వినియోగం, ప్రభుత్వం అమలుచేసే మెనూ ప్రణాళిక ఆహార నాణ్యతపై నియంత్రణ లాంటి పద్ధతులు పాటిస్తూ వంట సిబ్బంది తాము అందించే భోజన సేవల నాణ్యతను మరింత మెరుగుపరచగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఫుడ్ ఇన్స్పెక్షన్ వాహనంను కలెక్టర్ పరిశీలించి యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయునికి నివాళులు అర్పించిన కలెక్టర్

**ఖమ్మం వన్ టౌన్, ఆర్గాన్ న్యూస్,జూన్ 4 :** చిరునోముల ప్రభుత్వ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నల్లగట్ల వెంకట క్రిష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఖమ్మం మామిళ్లగూడెంలోని వారి నివాసంలో వెంకట క్రిష్ణప్రసాద్ భౌతికాయానికి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

## మెరుగైన వైద్యాన్ని అందించడంలో సింగరేణి అధికారులు అలసత్వం వీడాలి

- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** కార్మికులకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో సింగరేణి అధికారులు అలసత్వం వీడాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట టిబిజికేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్యం కోసం చేపట్టిన నిరసన దీక్షకు వారు హాజరై ప్రసంగించారు. కార్మికుల రక్తంతో సింగరేణి సంస్థ లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ వారికి మెరుగైన వైద్యం అందించ డంలో నిర్లక్ష్యం వహించడానికి తీవ్రంగా తప్పుపట్టారు. సింగరేణి కార్మికులు పుడమి తల్లి గర్భంలోకి వెళ్లి అసమాన ధైర్యసహసాలతో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారని కొనియాడారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ అడగకముందే అనేక హక్కులు సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయల లాభాలతో నడుస్తున్న సంస్థలో బీపీ, షుగర్ మందుల గోలీలు లేకపోవడం బాధాకరమని అన్నారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ రిఫరల్ విధానాన్ని సమీక్షించాలని, కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డు ఇవ్వాలని, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన సింగరేణి ఉద్యోగులతో పారామెడికల్ పోస్టులను భక్తి చేయాలన్నారు. సింగరేణిలో వైద్య సహాయం మెరుగుపరచడానికి 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్ పా కె వెంకటేశ్వర్లుని కలసి వినతి పత్రం అందజేశారు. టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సీతామహాలక్ష్మి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పార్లపల్లి రవి, కొత్తగూడెం కార్పొరేట్, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, రామగుండం డివిజన్ 123, శ్రీరాంపూర్, బెల్లంపల్లి డివిజన్ ఉపాధ్యక్షులు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, జాఫర్, హుస్సేన్, నాగలి వెంకటేశ్వర్లు, బడితల సమ్మయ్య, నాగెల్లి సాంబయ్య, ఐలి శ్రీనివాస్, వడ్డేపల్లి శంకర్, లక్ష్మణ్, మల్రాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనధికారికంగా మద్యం ధరల పెంపు !

### మందుబాబుల ఆందోళన



**రంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** రంగారెడ్డి జిల్లా, లోని అన్ని మండల కేంద్రాలలో అనధికారికంగా వైన్ షాపుల యజమానులు కుమ్మక్కై మద్యం ధరలు పది రూపాయల మేర పెంచినట్లు మందుబాబులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం నాడు అనేక మద్యం దుకాణాలను సందర్శించిన మా ప్రతినిధికి విస్తుపోయే విషయాలు తెలిశాయి. అధికారికంగా గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం క్వార్టర్ పై పది రూపాయలు, హాఫ్ బాటిల్ పై 20 రూపాయలు ఫుల్ బాటిల్ పై 30 రూపాయలు పెంచిన విషయం విధితమే. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలోని వైన్స్ షాపులలో 90యం. యల్. బాటిల్స్ పై ప్రభుత్వం అధికారికంగా పెంపు చేయకపోయినా పది రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని మందు బాబులు ఆవేదన చెందుతున్నారు. వాస్తవంగా కూలీ నాలి చేసుకుని, రోజువారి పనులు చేసుకునే పొట్ట పోసుకొనేవారు, క్వార్టర్, ఫుల్ బాటిల్స్ కొనుగోలు చేయలేక 90 ఎంఎల్. మద్యంతో సరిపెట్టుకుంటూ ఉంటారు. అదేవిధంగా చీప్ లిక్కర్ కొనుగోలు చేసే వినియోగదారులు కూడా అధికంగా 10 రూపాయలు వసూలు చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఖజానాకు ఒక్క పైసా చేరకుండా అనధికారికంగా 90 ఎం ఎల్ బాటిల్ పై పెంచిన సొమ్ము ఎక్కడికి వెళుతుందో ఎక్సైజ్ శాఖ దర్యాప్తు చేసి పేద ప్రజల కడుపు కొట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.




## క్యూబాకు అండగా నిలబడతాం

- ఆదేశ ప్రజానీకానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తాం
- సిపిఎం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసూళ్లు

**సూర్యాపేట, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** క్యూబా పై అమెరికా ఆంక్షలు విధించడం మూలంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వారిని ఆదుకునేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసులు చేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మోతే మండలం సిరికొండ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆనిధిని సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబా పై అమెరికా ఆంక్షలు అన్యాయమైనవి, అమానవీయమైనవి అన్నారు. ఈ ఆంక్షలు క్యూబా ప్రజల జీవితాన్ని తీవ్రంగా దెబ్బతిస్తున్నాయన్నారు. అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు వల్ల క్యూబా దేశం 65 ఏళ్ల నుండి నలిగిపోతుందన్నారు. అమెరికా ఆంక్షలు క్యూబా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీశాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు పాల్గొన్నారు.



## నాకో ప్లేస్ ఇవ్వండి... నేనూ ఆడతా...!

- కూసుమంచి మండలం నర్సింహులగూడెంలో పొంగులేటి ఆటవిడుపు
- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి
- ఆట అనంతరం కాసేపు ఆటగాళ్లతో మాటముచ్చట..

**పాలేరు,కూసుమంచి, ఆర్గాన్, జూన్ 4 :** ఏరా పిల్లలు.... వాలీబాల్ ఆడుతున్నట్టునారు.... నాకో ప్లేస్ ఇవ్వండి.... నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్యలోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని... విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

## జాతీయ రహదారులలో ట్రాన్స్ జెండర్ల వికృత చేష్టలు

- సరూర్నగర్ పరిధిలో కాలనీలో రాత్రివేళ సంచరిస్తున్న ట్రాన్సజెండర్లు
- అడ్డాగా మారిన సర్వీస్ రోడ్డు
- చైతన్యపురి నుంచి పెద్ద అంబర్పేట రింగ్ రోడ్డు వరకు రాత్రివేళ వ్యభిచారం
- పోలీసులు దాడులు చేసినా ఆగని దందా
- శివారు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలతో ప్రజల ఇక్కట్లు



**రంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4 :** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఎల్బీనగర్, నుండి అంబర్పేట వరకు జాతీయ రహదారిలో ట్రాన్స్ జెండర్ల వికృత చేష్టలు ప్రజలకు తలనొప్పిగా మారాయి. ట్రాన్స్ జెండర్లకు అడ్డాగా మారిన ఈ రహదారిలో వాహనదారులను బెంబేలెత్తిస్తున్నారు. విజయవాడ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులను ట్రాన్స్ జెండర్లు పూర్తిగా ఆక్రమించి బహిరంగ వ్యభిచారానికి పాల్పడుతున్నారు. రోడ్లపైనే కాకుండా శివారు కాలనీలలో నివాసం ఉంటూ అక్కడ కూడా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. సమీప కాలనీలలో నివాసం ఉంటూ స్థానికంగా ఉండే మహిళలు యువతులు సాయంత్రం బయటకు రావాలంటే భయపడవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. పూర్తిగా అమ్మాయిలుగా వేషధారణ మార్చి అర్ధ నగ్నంగా రోడ్లపై తిరుగుతూ విటులను ఆకర్షిస్తున్నారు ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని సరూర్నగర్, చైతన్యపురి, వనస్థలిపురం, హయత్ నగర్, పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్ జెండర్లు రోడ్లపై బహిరంగంగా వ్యభిచారానికి పాల్పడుతున్నారు. స్థానికుల ఫిర్యాదుతో పలుమార్లు పోలీసులు కేసులు పెట్టి దాడులు చేసినా ట్రాన్స్ జెండర్ల వికృత చేష్టలకు అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు.

### అద్దె ఇళ్లల్లో నివాసం- సర్వీసు రోడ్లపై వ్యాపారం

శివారు కాలనీలలో ట్రాన్స్ జెండర్లు అద్దె ఇంట్లో ఉంటూ న్యూసెన్సు సృష్టిస్తున్నారు. పగటిపూట ఇతర ప్రాంతాలలో ఉంటున్న ట్రాన్స్ జెండర్లు రాత్రి కాగానే శివారు కాలనీలకు వచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. అసాంఘిక కార్యక్రమాలతో పాటు స్థానికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ట్రాన్స్ జెండర్లు అర్ధనగ్న ప్రదర్శనలతో సాయంత్రం వేళ మహిళలు యువతులు బయటికి రావాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పి. అండ్. టి. కాలనీ సరూర్నగర్ చెరువు కట్ట కింద ఉన్న కల్లు కాంపౌండ్ సమీపంలో నివాసం ఉంటూ రాత్రి వేళ రోడ్లపైకి వచ్చి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్న ట్రాన్స్ జెండర్ లపై మార్చి రెండవ తేదీ రాత్రి దాడులు నిర్వహించి పది మందిని సరూర్నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు ఉంటున్న ఏరియాను రెడ్ లైట్ ఏరియాగా మార్చి స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇష్ట రీతిలో సెక్స్ దందా చేస్తున్నారు. గతంలో చైతన్యపురి రైల్వే స్టేషన్ పరిధిలో రాత్రి వేళలో వాహనదారులను అడ్డుకుంటూ విటులను ఆకర్షిస్తున్న ట్రాన్స్ జెండార్లను చైతన్యపురి పోలీసులు అలాగే ఎల్బీనగర్ వనస్థలిపురం పోలీసులు చింతలకుంట ఆటోనగర్ ప్రాంతాలలో నిర్మానుష్య ప్రాంతాలలో తిష్ట వేసిన ట్రాన్స్ జెండర్ లనుఅరెస్టు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టారు. హయత్ నగర్ పోలీసులు విజయవాడ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో దాడులు చేశారు. దీనితో పాటు పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలో దాడులు నిర్వహించి వ్యభిచారం నిర్వహిస్తున్న ట్రాన్స్ జెండర్ లను అరెస్టు చేశారు. పోలీసులు ఎన్నిసార్లు దాడులు చేసిన విజయవాడ జాతీయ రహదారిపై ట్రాన్స్ జెండర్ల ఆగడాలను అరికట్టలేక పోతున్నారు.

### విరాట్‌నగర్‌లో ఏండ్లుగా తిష్ట వేసిన ట్రాన్స్ జెండర్లు

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మంద మల్లమ్మ గార్డెన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా ట్రాన్స్జెండర్ లు ఒక అద్దె గృహాన్ని ( సుమారు 20 గదుల ఇల్లు) అద్దెకు తీసుకుని నివాసం ఉంటూ సాయంత్రం కాగానే సమీపంలో ఉన్న మద్యం దుకాణాలలో మందు బాబుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న సంఘటనలు, అదేవిధంగా ఆ రహదారి వెంట వెళుతున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

### బతుకు బండి నడిచేందుకు ఉపాధి కల్పించండి

బతుకుతెరువు కోసం వ్యభిచారం చేస్తున్నట్లు పలువురు ట్రాన్స్ జెండర్లు పేర్కొంటున్నారు. తమకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే తమ వృత్తిని వదిలివేసి జీవిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ట్రాన్స్ జెండర్ లకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జేడీ కుసుమ జగదీష్ చిరకాల వాంఛ మల్లంపల్లి మండలం

**- మంత్రి సీతక్కను కలిసిన కుసుమ జగదీష్ సతీమణి రమదేవి**



**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** ములుగు జిల్లా నూతన మల్లంపల్లి మండలానికి మాజీ జెడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీష్ కృషికి గుర్తింపుగా జేడీ మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కుసుమ రమాదేవి మర్యాద పూర్వకంగా కలిసి కృత్ఞతలు తెలిపారు శాలువతో సన్మానించారు. కుసుమ జగదీష్ తల్లిదండ్రులను ఆదినారాయణ సులోచన నిన్నటి రోజున మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. దివంగత నేత కుసుమ జగదీష్ సతీమణి రమాదేవి మాట్లాడుతూ మాజీ జెడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీష్ ఉన్న ఊరు కన్నతల్లి లాంటింది అని చెప్పే వారు మల్లంపల్లి మండలం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. వారు మన మధ్యలో లేకపోయినా మంత్రి సీతక్క వారి సేవలను గుర్తించి జేడీ మల్లంపల్లి అని నామకరణం చేయడం సీతక్క గొప్ప హృదయాన్ని బట్టి సంతోషిస్తున్నాను అన్నారు వారికి మా కుటుంబం తరుపున కృత్ఞతలు తెలిపారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల కొరకు ఆలోచన చేసే నేత మన సీతక్క అని మరొక్క మారు ఈ నిర్ణయం ద్వారా మనకు అర్థం అవుతుంది అన్నారు.

ప్రాంతీయం

# గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 9 కోట్ల 63 లక్షల రూపాయలతో చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు
- కూసుమంచిలో జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన
- కూసుమంచి మండలంలో పర్యటించి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



**పాలేరు,కూసుమంచి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట – అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు. చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ల చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మ-రమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడ వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు చేశామని అన్నారు.

### అనర్హులకు పొరపాటున మంజూరైతే వెంటనే రద్దు చేస్తాం

చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. పాత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపయోగ పడే చెక్క ఉంటే పక్కకు పెట్టి ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## లోకో వాకో లైవ్ మ్యూజిక్

### ఎమ్మెల్యే సబితకు ఆహ్వానం

**రంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూన్ 04:** గచ్చిబౌలి వేదికగా ఈనెల ఏడవ తేదీన జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన "లోకో వాకో లైవ్ మ్యూజిక్" కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ శాసనస భ్యురాలు మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డికి నిర్వాహ కులు అధికారిక ఆహ్వానం అందించారు. బుధ వారం క్యాంపు కార్యాలయంలో కార్యక్రమ నిర్వాహకురాలు పావని రెడ్డి, మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్కాల కామేష్ రెడ్డి ఇతర ప్రము-ఖులు ఆమెను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగీత అభిమానులకు అద్భుత అనుభూతిని అందించబోయే ఈ లైవ్ ఈవెంట్ కు ప్రముఖ కళాకారులు సంగీత దర్శకులు హాజరవుతారని పావని రెడ్డి తెలిపారు.



## మీ నిర్విరామ సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 12 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం అర్బన్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4 :** దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హోదాలో పనిచేసిన యం. మెహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు.

### కలెక్టర్‌కు చివరి ఇంటర్వ్యూ

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉ ద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉ ద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం వన్ టౌన్, ఆర్గాన్, జూన్ 4:** బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్ తో కలిసి ఇంటిగ్రేటెడ్ న్యూ బస్టాండ్ మార్కెట్ ను పరిశీలించారు. రైతు బజార్ కి సంబంధించిన విషయాలను అడిగి తెలుసు కున్నారు. ఆదాయ, వ్యయాలు, త్రాగునీరు, సానిటరీ సమస్యలు, బాత్ రూమ్స్ ల పనితీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.



## జనహృదయనేతకు ఘన నివాళులు

- కారేపల్లిలో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభ
- పార్టీలకతీతంగా హాజరైన నాయకులు

**కారేపల్లి,ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దివంగత నేత బానోత్ మదన్ లాల్ సంస్మరణ సభను సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్ లో జరిగిన సంతాప సభకు హాజరైన పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ గిరిజన బంజారా జాతిలో పుట్టిన మదన్లాల్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే వారన్నారు. ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మదన్ లాల్ అకాల మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని కన్నీటి పర్వమయ్యారు భౌతికంగా మదన్ లాల్ మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇటువంటి రోజంటూ ఒకటి వస్తుందని కలలో కూడా ఊహించలేదని పలువురు కంటతడి పెట్టారు అంతకు ముందు పలువురు నాయకులు మదన్లాల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో హాజరైన మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్ ఉన్నం వీరేందర్ మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు రైతుబంధు మాజీ కన్వీనర్ హనుమకొండ రమేష్ మాజీ ఎంపీటీసీలు జడల వసంత పెద్ద బోయిన ఉమాశంకర్ మాజీ సర్పంచులు ఇస్రావత్ బన్సీలాల్ బానోత్ కుమార్ భూక్య రమణ గూగులోత్ సక్రూ నాయక్ ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు భూక్య చందు నాయక్ బిఆర్ఎస్ నాయకులు షేక్ గౌస్ ద్దీన్ గంగారబోయిన సత్యం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ)మండల కార్యదర్శి వై ప్రకాష్ తేజ నాయక్ అంబేద్కర్ సంఘం నాయకుడు అదెర్ల రాములు విశ్రాంత ఉద్యోగి బానోత్ రాములు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- పథకం అమలులో అలసత్వం తగదు
- సంబంధిత అధికారులతో పర్యవేక్షణ జరపండి
- డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు



**ఖమ్మం అర్బన్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించా యి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రా లను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్ల నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### అధికారుల అలసత్వంతో పథకం నిర్వీర్యం

ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపురాకపో వడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ.1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్ధపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సిం హారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్‌విఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి పాల్గొన్నారు.

## ఎర్రజెండా ద్వారానే సమ సమాజ వ్యవస్థ సాధ్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**మిర్యాలగూడ ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** ఆర్థిక సమానత్వం కోసం ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేయని సమసమాజ స్థాపన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. బుధవారం యాద్గర్ పల్లి గ్రామంలో జరిగిన మిర్యాలగూడ మండల సిపిఐ 10వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అసమానతలు లేని సమసమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం తప్పదని సోష లిజం సమ సమాజం కోసం అవిశ్రాంత పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందని పేదల తరపున కష్టజీవుల తరపున నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడిన విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని , నిరంతరం ప్రజా పోరాటా లు నిర్వహించే కమ్యూనిస్టు ఉ ద్యమాలలో ప్రజలు అధిక సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని పిలుపుని చ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు. సీపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..గత ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ మహాసభలో మండల కార్యదర్శి ఎండి సయీద్, దామరచర్ల మండల కార్యదర్శి డి లింగనాయక్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదయ్య, బిళ్ళ కనకయ్య, బంటు రాజేశ్వరి, రామలింగం, జి,యాదగిరి, పద్మ, శాంత, వలపట్ల వెంకన్న, జి మట్టయ్య, ముత్తు, జగన్, సైదమ్మ, రమేష్, రాములు, మర్తమ్మ, అనిత, ఇద్దయ్య, సిహెచ్ రాములు, లక్ష్మీ, ధనమ్మ , రేణుక పాల్గొన్నారు.



## విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

**రంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వరి పరిశోధన స్థానం (ఏఆర్ఐ) క్యాంపస్ జనసంద్రమైంది. మంగళ బుధవారం వరి జొన్న కంది ఆముదం విత్తనాలను డబ్బులకు పంపిణి చేసే కార్యక్రమం ప్రారంభం అయ్యింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఉపయోగపడే విధంగా, వరి, జొన్న, కంది, విత్తనాలను వరి పరిశోధన కేంద్రస్థానం ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. 10,250 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో పెట్టారు. అయితే ఇది ఇలా ఉండగా అమ్మకాలు ప్రారంభించిన మంగళవారం నాడే సగం వరకు విత్తనాలు అయి-పోయాయని బుధవారం నాడు పూర్తిగా విత్తనాల అమ్మకాలు పూర్తి అయ్యాయని ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాలలో 30 వేల విత్తనాల కిట్లు ఉచితంగా అందజేశామని ప్రొఫెసర్ అల్తాస్ జానయ్య పేర్కొన్నారు.

ప్రాంతీయం



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పెబ్బేరు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**వనపర్తి ,ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, జూన్ 4 :** పెబ్బేరు పట్టణం 1వ వార్డుకు చెందిన దాదాపు 30మంది పార్టీ శ్రేణులు, మహిళలు బుధవారం కాంగ్రెస్ నాయకులు గంధం ఉత్తంకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మహిళాభివృద్ధికి, నిరుపేదల అభ్యున్నతికి పాటుపడి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై నేడు పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు గంధం రాజశేఖర్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీగా సంవత్సరం పూర్తి

- పోరిక బలరాం నాయక్ ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

**మహబూబాబాద్, మరిపెడ,ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ప్రజల ఆశీర్వాదంతో, అఖండ మెజార్టీతో గెలిచి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు ,ఇచ్చి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జెడ్పిటిసిలు హెచ్ వెంకటేశ్వర్లు,బండారు వెంకన్న,%=ూా% మెంబర్ రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్,గూగులోత్ దసరు నాయక్,మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి,జూలకంటి సీతారాం రెడ్డి,నూనావత్ రమేష్ నాయక్,రాము గౌడ్,బానోత్ వెంకన్న,చిదురాల వసంత్ రావు,వేముల శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు,నెల్లికుదురు మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గూగులోత్ వంశీ నాయక్,షేక్ రియాజ్ అన్సారి,మాలోత్ అరుణ్ నాయక్,భాస్కర్, తుల ప్రణయ్, ఫరూక్, హస్సేన్,భరత్,రషీద్ ఖాన్,సతీష్, అరీఫ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు

- అభివృద్ధి పథంలో దుసుకపోతున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

**మందమర్రి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** మందమర్రి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రోజున పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ గెలిచి సంవత్సర కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని మందమర్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమలరెడ్డి పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి తనయుడు పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాలన సంవత్సరం గడిచిన సందర్భంగా మందమర్రిలో వార్షికోత్సవ సభను నిర్వహించామని, వారు పెద్దపెల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని, సింగరేణి లో కాకా వెంకటస్వామి కాలంలో పెన్షన్ వచ్చే విధంగా చేశారని, ఇప్పుడు సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 10,000 రూపాయల పెన్షన్ వచ్చేలాగా చేసిన ఘనత మన ఎంపీ గారిదని, సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని, ఎల్లంపల్లి ముప్పు గ్రామం బాధితులకు పరిహారం వచ్చేలాగా చేశారని, ముఖ్యంగా కోల్బేట్ ఏరియాలో కరోనా కాలంలో నిర్వహించిన అజిని ఎక్స్ప్రెస్ పున ప్రారంభం చేపించారని, పెద్దపల్లిలో తిరుపతి ఎక్స్ప్రెస్ ను హాల్డింగ్, రామగుండంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు కృషి, పెద్దపెల్లి నియోజకవర్గం లో నవోదయ విద్యాలయాలు ఏర్పాటుకు కృషి, ఏంటి పిసి పవర్ ప్లాంట్ విస్తరణకు కృషి, అలాగే బడుగు బలహీన వర్గాలకు త్రాగునీరు అందించేలా బోర్వెల్ లాంటి వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ అభివృద్ధి బాటలో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నామిని ముత్తయ్య వనం నరసన్న ఎర్ర రాజు ఇషాక్ బండి శంకర్ లక్ష్మణ్ శివరామకృష్ణ సతీష్ వెంకన్న రాచర్ల గణేష్ చర్ల సంతోష్ విజయ్ సతీష్ వేణు శ్రీనివాస్ అంజయ్య గట్ల సారంగపాణి యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ ఎండి చావిద్ ఖాన్ ముడారపు శేఖర్ సురేందర్ చోటు మహేష్ సూరజ్ రాజు అజయ్ బాచి పాల్గొన్నారు.

## బొగ్గు గని కార్మికుల సమస్యలపై ఉత్తరాంచల్
# డెహ్రాడూన్‌లో కీలక సమావేశం

- ఐదవ స్టాండర్డయ్జేషన్ జెబిసిసిఐ 11వ సమావేశం
- స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, జూన్ 4, ఆర్గాన్ న్యూస్ :** 5వ స్టాండర్డైజేషన్ జేబీసీసీఐ 11ను అనుసరించి కమిటీ సమావేశం స్థలం రిషికేష్ డెహ్రాడూన్ ఉత్తరాంచల్ (ఉత్తరఖండ్) రాష్ట్రం, సమావేశంలో బొగ్గు గని కార్మికుల సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి పలు ఆమోదయోగ్యమైన అంశాలను ఆమోదించింది కోలిండియా యాజమాన్యం. సంస్థ నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సెటిలింగ్ అలవెన్స్ రూ.12000 నుండి రూ.20000 వేల వరకు చెల్లించడానికి అంగీకరించిన యాజమాన్యం మెడికల్ అటెండెన్స్ రూల్స్ నియమ నిబంధనలను సవరించి తద్వారా అనారోగ్యంగా ఉన్న కార్మికునికి హైయర్ సెంటర్ రిఫరల్ చేసినచో అటెండెంట్ (సహాయకుడు)కి కూడా ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, ప్రయాణభత్యము చెల్లించడానికి అంగీకారం కుదిరింది. మజ్దూర్ అనే డెసిగ్నేషన్ ఉన్న, జాబ్ డిస్క్రిప్షన్ నా మెన్ క్లాచర్ లో అసిస్టెంట్ అనే డెసిగ్నేషన్, ఉదాహరణకు కోల్ షాంప్లింగ్ మజ్దూర్, స్టోర్ ఇష్యూ మజ్దూర్, సర్వే మజ్దూర్ డెసిగ్నేషన్ మారుస్తూ అసిస్టెంట్ గా ఆదేశాలు జారీ చేయుటకు ఒప్పందం కుదిరింది. బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్ మెంట్ లలో రాపిడ్ గ్రావిటీ ఫిల్టరేషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు ఒప్పందం కుదిరింది. వినికిడి చెవిటి, లోపంతో బాధపడుతున్న ఉద్యోగికి రూ.40వేలు చెల్లించడానికి ఒప్పందం కుదిరింది. బొగ్గు గనులలో యూనియన్ ద్వారా నామినేట్ చేయబడిన మహిళా ప్రతినిధిని మహిళా సాధికారికత కమిటీకి నామినేట్ చేయాలని ఒప్పందం కుదిరింది. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్ మెంట్ లలో పనిచేయుచున్న కార్మికులకు, మహిళా కార్మికులకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఒప్పందం కుదిరింది. సర్వీస్ లింకుడ్ ప్రమోషన్ గడువు తేదీ నుండి అండర్ గ్రౌండ్ కార్మికులకు 7సంవత్సరాలు, సర్ఫేస్ కార్మికులకు 8సంవత్సరాలు పదోన్నతి కల్పించడం కాలపరిమి తిపై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుందామ ని తెలిపినారు. సంస్థలో పనిచేస్తున్న ఫోర్ మెన్‌లకు 1993 నుండి నోషనల్ సీనియార్టీ పదోన్నతి కల్పిం చాలని చర్చించడం తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుం టారని తెలిపినారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగికి పరిమిత సర్టిఫికెట్ కలిగి ఉన్న, నేషనల్ సీనియారిటీ గురించి చర్చించ డం సానుకూలంగా స్పందించిన యాజమాన్యం.. పదవి విరమణ పొందిన బొగ్గు గని కార్మికుల సవరించిన పెన్షన్ మరియు మెమోరండంలో పొందుపరిచిన అంశాలను తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపినారు. ఈ సమావేశానికి అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎం ఎస్ నుండి స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు శ్రీ సుధీర్ గురు డే, శ్రీ మజ్రాల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య, ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల గురించి గ్రామాల్లో ప్రచారం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ,ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, జూన్ 4 :** బుధవారం వనపర్తి మండలం అంకూర్, బలిజపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన భూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే పంచార లేదా, గ్రామంలో రెవెన్యు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టామ్ టామ్ చేశారా అని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సుల పై ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్కడే పరిష్కరించదగిన వాటిని రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నోటీస్ ఇవ్వాల్సిన వాటికి వెంటనే నోటీస్ లు జారీ చేసి గడువు లోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**చౌక ధర దుకాణాల్లో రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి**

జిల్లాలోని అన్ని చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్, పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీల్లోని చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌక ధర దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చోట జరగకుండా ఆన్లైన్ రికార్డుతో పాటు స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. బియ్యం ఇచ్చిన రసీదులను లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సన్న బియ్యం బాగుందా? ఇదే బియ్యం తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యం బాగుందని దీనినే తింటున్నామని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరించారు. ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు

### ములుగు జిల్లాలో ఇందిరమ్మ గృహాలపై, రాజీవ్ పథకంపై వస్తున్న ఆరోపణలు



**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీకి సంబంధించిన నాయకులు వారి చుట్టాలకు బంధువులకు ఇందిరమ్మ ఇండ్లు రాయించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంగపేట మండలంలో చెరుపల్లి గ్రామంలో జరిగిన మీటింగ్ లో అధికారులను నిలదీసి మాట్లాడిన సంగతి ప్రజలు చూస్తున్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు రాలేదని ఆమె అధికారులను నిలదీసి అడిగినది మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలో ఒక్కొక్కరి పేరు రెండుసార్లు లిస్టులో రావడం జరిగినది..ఇది అధికారులది తప్పా? చోటామోటా నాయకులది తప్పా? అని మహిళా అధికారులను నిలదీయడం జరిగింది. ప్రజా ప్రభుత్వము అంటూనే నిరుపేద ప్రజలను మోసం చేస్తున్నారు ఈ పాలకులు అని ప్రజలు అంటున్నారు. జిల్లాలో రాజీవ్ పథకంలో సెలెక్ట్ అయిన లబ్ధిదారుల నుండి కొంతమంది చోట మోట లీడర్లు లబ్ధిదారుల నుండి మీకు లోన్లు ఇప్పిస్తామని వారి నుండి పదివేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇండ్లపై రాజీవ్ పథకంపై దృష్టి పెట్టి నిరుపేదలైన ప్రజలకు న్యాయం జరగాలని ప్రజలు కోరుచున్నారు.

## భూ సమస్యలు పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులు

- రేషన్ దుకాణాలు తనిఖీ
- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**సూర్యాపేట ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** భూ సమస్యలను పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం మేళ్లచెర్వు మండలం రేవూరు, హుజూర్నగర్ టౌన్ హాల్ లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొనిరాగా ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా , రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపారు. అట్టి ధరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు రేవూరు, మేళచెర్వు గ్రామంలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందిపడకుండా సన్నబియ్యం పంపిణి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి మేళ్లచెరువు లోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లుని, అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డివో శ్రీనివాసులు, తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి,ఆర్ ఐ లు సుశీల, మోషీన్ బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 120 మంది బాలికలకు నెల రోజులు వర్క్ షాప్ నిర్వహణ
- లి ఎన్టిపిసి సంస్థ చేసే మంచి పనులు ప్రజలకు చేరేలా కార్యాచరణ
- బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్


**రామగుండం,ఆర్గాన్ న్యూస్, జూన్ 5:** బాలిక సాధికారత వర్క్ షాప్ లో పాల్గొన్న 120 మంది బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్టిపిసి ఈడిఎం ఆడిటోరియంలో నిర్వహించిన బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్టిపిసి సంస్థ ఏర్పాటు చేసి 50 సంవత్సరాల పాటు నిర్విరామంగా ప్రజలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి విజయవంతంగా చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేయడం పట్ల తనకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎన్టిపిసి సంస్థను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, ఉన్నత అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 క్రింద 120 మంది బాలికలకు 30 రోజుల పాటు శిక్షణ అందించారని తెలిపారు. బాలికలు శిక్షణ ముగిసిన తర్వాత మంచి ఆత్మవిశ్వాసం స్పష్టంగా తెలుస్తోందని, ఇట్టి మార్పు సాధ్యం చేసిన ఎన్టిపిసి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ను పూర్తి చేసుకున్న బాలికలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రాబోయే 5,10 సంవత్సరాల తర్వాత 120 మంది బాలికలు గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్టి.పి.సి.ఈ.డి చందన్ కుమార్ సామంత, రాఖీ సమంత బిజొయ్ కుమార్ సిక్దర్ ,సింగ రాయ్, బాబర్ సలీం పాషా, ప్రవీణ్ చౌదరి వేముగంటి యుగేందర్ రావు సి ఎస్ ఆర్ – హెచ్ ఆర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసిలో కన్నుల విందుగా ముగిసిన
# బాలికా సాధికారిక వర్క్ షాప్

- బాలికల నృత్యాలతో గ్రూపు డాన్సులతో అలరించిన ఆడిటోరియం
- రామగుండం ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమంత తెలుగు మాటలపై, ఉపన్యాసం పై హర్షధ్వనాలు

**రామగుండం కార్పొరేషన్,జూన్ 4, ఆర్గాన్ న్యూస్:** భారతదేశ నలుమూలలకు వెలుగులందిస్తూ దేశ ఖ్యాతి పొందిన రామగుండం ఎన్టిపిసి కేంద్రంలో 30 రోజులుగా 120 మంది బాలికలు బాలిక సాధికారిక వర్క్ షాప్ లో శిక్షణ పొంది బుధవారం జరిగిన ముగింపు సమావేశంలో వారి ఆట పాటలతో అతిథులను ఆహ్వానితులకు వీరు మాట్లాడిన మాటలు సభికులను ఆనందింపజేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక అతిథిగా తెలంగాణ ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత వారు మాట్లాడిన వేరువేరు ప్రసంగాలలో ఎన్ టి పి సి యొక్క ఖ్యాతిని ఇనుమడింప చేశారు ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలుగులో మాట్లాడిన రెండు పదాలు సబికుల అందర్నీ నవ్విస్తూ హర్షద్వానాలకి తావిచ్చాయి అలాగే 30 రోజులు పలు అంశాలపై శిక్షణ పొందిన బాలికలు వారు ప్రదర్శించిన నృత్యాలు గ్రూప్ డాన్సులు యోగ ప్రదర్శనలు జానపద నృత్యాలు సభికులను ఎంతో సంతోసింప చేశాయి ప్రత్యేక ఆహ్వానితులు కూడా కరతాళ ధ్వనులతో వారికి మరింత ఉత్సాహాన్ని కల్పింపజేశారు నిర్వాహకులు. హాజరైన సభ్యులందరికీ స్వీట్లు పంపిణీ చేసి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి కనువిందులు చేసిన తీరు చూడముచ్చటగా ఉన్నాయంటూ వచ్చిన అన్ని రంగాల మహిళలు అతిథులు చర్చించుకోవడం కొస మెరుపు..అనంతరం 120 మంది బాలికలకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేసి చక్కటి భోజన వసతిని కల్పించి వారిని ఆశీర్వదించారు.



# గుంజలూరులో అంధకారం!

**సూర్యాపేట, ఆర్గాన్ న్యూస్,జూన్ 4:** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో పంచాయతీ అధికారులు గ్రామాల పరిశీలనను పట్టించుకోక పోవడంతో గ్రామాలలో సమస్యలు తిష్ట వేశాయి. పారిశుద్ధ్యం, సాగునీటి సౌకర్యం, వీధిలైట్లు, మురికి కాలువలు, పూడికతీత పనులను పర్యవేక్షణ చేయాల్సిన వారు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని సమస్యలను గాలికి వదిలేశారు. దీంతో గ్రామంలో పంచాయతీ సమస్యలు తీవ్రమయ్యాయి. చివ్వెంల మండల పరిధిలోని గుంజలూరులో వీధి దీపాలు వెలగక రెండు వారాలు దారుతున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి పుట్టించుకోవడం లేదు. నిత్యం గ్రామంలో విధులకు హాజరు కాకపోవడంతో పాటు గ్రామంలో సమస్యలను పట్టించుకోకపోవడంతో గ్రామంలో మురికి కాలువలలో దుర్గంధం వ్యాపిస్తుంది. పారిశుద్ధ్య పనులు నిత్యం చేపట్టకపోవడంతో గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో పారిశుధ్యం పడకేసింది. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను పర్యవేక్షించాల్సిన ఎంపీఓ తానే విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఎం పి ఓ విషయం పంచాయతీరాజ్ డివిజన్, జిల్లా అధికారులకు తెలిసినప్పటికిని వారు కూడా పట్టించుకోకపోవడంతో వారి విధులకు హాజరైన, కాకుండా ఎవరు ఏమి అనలేని దుస్థితి నెలకొంది. సంబంధిత శాఖ అధికారుల పనితీరుపై జిల్లా పాలనాధికారి దృష్టి సారించి విధులకు రాని ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామంలో వీధిలైట్లు, మురుగు కాలువలు, పారిశుద్ధ్య పనులు తక్షణమే పట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. పంచాయితీ కార్యదర్శి, ఎం పి ఓ విధులకు గైరాజరు విషయమై చివ్వెంల ఎంపీవో దయాకర్ ను వివరణ కోరేందుకు చరవాణిలో ప్రయత్నించగా స్పందించలేదు.

ప్రాంతీయం



## ఘనంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జన్మదిన వేడుకలు

**వనపర్తి ,ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, జూన్ 4 :** జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు జిల్లా ఉన్నతాధికారులు మరియు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు అభిమానులు హాజరై ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరికొందరు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు వారు మాట్లాడుతూ..రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లాకు ఎస్పీగా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు.అసాంఘిక కార్య కలాపాల నేపథ్యం గల వారిని ,రౌడీ షీటర్లను మత్తు పదార్థాలకు బానిసలైన వారిని పిలిచి వారికి చక్కటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంతేగాక విద్యార్థులు వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలతో మహిళా సంస్థలతో సమావేశాలు నిర్వహించి సంస్కారవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో వారికి వివరించారనీ గుర్తు చేసుకున్నారు. అలాగే పండుగలు ఉత్సవాల సందర్భంగా ఆయా మతాలవారిని ఆహ్వానించి శాంతియుత వాతావరణానికి తీసుకున్న జాగ్రత్తలను గూర్చి వివరించారు.చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, స్వర్ణకార, యాదవ సంఘాల వారితోపాటు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాత అలవాట్లు పక్కకెట్టి పనిచేయండి

- అందరికీ అండగా ఉంటా.. ఆపదలో ఆప్తుడిగా వస్తా
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి, ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, జూన్ 4 :** వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారు.గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు.పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సొంతింటి కల సాకారమే సర్కార్ ధ్యేయం

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ శాసనసభ్యుడు డా కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు ఈ పథకం కింద విడతల వారీగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగ జరుగుతుందని ఇందులో అవకతవకలకు అవినీతికి తావులేదని ఆయన స్పష్టం చేశారు గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గూడులేని పేదలకు ఇళ్లు ఇవ్వలేదని ఆయన విమర్శించారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని ఆయన వివరించారు నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేయడమే ఈ పథకం ఉద్దేశమని ఎమ్మెల్యే డా కవ్వంపల్లి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల తహసీల్దార్ శ్రీనివాస్ ప్రత్యేకాధికారి రామానుజాచారి పీడీ గంగాధర్ గృహనిర్మాణ సంస్థ ఏఈ మహేందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి కొమెర రవీందర్ రెడ్డి మాతంగి అనిల్ మార్గం మల్లేశం చంద్రారెడ్డి తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

**పార్వెల్లలో రెవెన్యూ సదస్సు..** గన్నేరువరం మండలం పార్వెల్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పేరిట బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.

## కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై బీఆర్ఎస్ అభ్యంతరం

- శాస్త్రీయత లేకుండానే ముసాయిదా
- బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్




**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డిలిమిటేషన్‌ను శాస్త్రీయతలేకుండా చేపట్టారని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తీవ్ర విమర్శలు చేశారు ప్రస్తుతం 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై ఆయన అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశారు టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు మాత్రమే కాకుండా ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదోవ పట్టించారని ఓట్లు లేని ప్రాంతాలను కలిపి ప్రజలను అయోమయంలోకి నెట్టేశారని అన్నారు సాంకేతికత పెరిగినప్పటికీ బౌండరీలు సరిగ్గా ఏర్పాటు కాలేదని ఆయన తెలిపారు అంతేకాక కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపై సమాధానం ఇవ్వాలన్నారు మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితాలో పారదర్శకత లేదని విమర్శించారు వంద ఫీట్ల రోడ్డు 60 ఫీట్ల రోడ్లను హద్దులుగా తీసుకోవాల్సింది కానీ ఎక్కడా అలాంటి ప్రాతిపదిక కనపడటం లేదని అన్నారు డివిజన్లలో చూపించిన ఓటర్ల లెక్కలు కూడా వాస్తవానికి దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు 66 డివిజన్లకు సంబంధించి ఇచ్చిన ఓటర్ల లిస్టు ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలతో పొంతన లేకుండా ఉందని ఉదాహరణకు 20వ డివిజన్లో 3000 63వ డివిజన్లో 2000 ఓట్లు మాత్రమే ఉన్నాయి కానీ 62వ డివిజన్లో 8250 ఓట్లు ఉన్నాయని వివరించారు ఈ విషయంలో కలెక్టర్‌ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరతామని లేదంటే కోర్టును ఆశ్రయించాల్సి ఉంటుందని హెచ్చరించారు సిస్టంను ధ్వంసం చేసేందుకే ఈ డిలిమిటేషన్ అని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందిన ఏజెన్సీ ద్వారా డిలిమిటేషన్ జరగాలని డిమాండ్ చేశారు ఈ ప్రెస్ మీట్‌లో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్ సుధగోని మాధవి కృష్ణ ఏదుల రాజశేఖర్ నాంపల్లి శ్రీనివాస్ నక్క పద్మ కృష్ణ సదానంద చారి పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ ఆరె రవి గౌడ్ కొత్త అనిల్ జెల్లోజి శ్రీనివాస్ కర్రె అనిల్ దుద్దేల ప్రశాంత్ జశ్వంత్ గూడెల్లి రాజకుమార్ జగన్ ఇర్ఫాన్ మేచినేని పవన్ మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ మాజీ సర్పంచులు ఊరడి మల్లారెడ్డి సంపత్ రావు సత్తినేని శ్రీనివాస్ ఒడ్నాల రాజు నాగుల కిరణ్ అనుమండ్ల ఉమాశంకర్ మాజీ ఎంపీటీసీలు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విడతల వారీగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అదనపు కలెక్టర్ తో కలిసి ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరవుతాయని అయితే ఒకేమారు కాకుండా దఫాల వారీగా ఇళ్లు ఇస్తామన్నారు ఇప్పుడు ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు అర్హులకు తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు అయితే గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కట్టించి ఇవ్వలేదన్నారు దోచుకోవడం దాచుకోవడమే తప్ప పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ పాలకులకు లేకుండాపోయిందని ఆయన ఎద్దేవా చేశారు ఇప్పుడు ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు నిరుపేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేయడం సంతోషంగా ఉందన్నారు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా అందజేస్తామన్నారు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆమె ఆదేశించారు ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆమె సూచించారు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లబ్ధిదారులకు చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూస్తామన్నారు ఆయా దశల్లో చెల్లింపులు చేస్తామని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె ప్రవీణ్ మండల తహసీల్దార్ చంద్రశేఖర్ పీడీ దామోదర్ రెడ్డి గృహనిర్మాణ సంస్థ ఏఈ రవళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి జెల్ల ప్రభాకర్ గూడెల్లి శ్రీకాంత్ బైర సంతోష్ పులి సంతోష్ ఆర్ మల్లికార్జున్ రావుల నర్సయ్య ఎండీ జహంగీర్ మధుసూదన్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి వల్ల రైతులు పడిన కష్టాలు అన్నీ, ఇన్నీ కావు

- ధరణిలోని లొసుగులను ఆసరా చేసుకొని గ్రామాల్లో కొందరు ఆక్రమణలకు తెగబడ్డారు
- భూభారతితో దరణి కష్టాలు మటుమాయం
- పోరండ్ల రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధ సమస్యలు భూ భారతి చట్టంతో సమసిపోతాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన ధరణి వల్ల రైతులు పడిను కష్టాలు ఇన్నీ అన్నీ కావన్నారు ధరణి లోని లొసుగులను అవకాశంగా చేసుకొని గ్రామాల్లో కొందరు ఆక్రమణలకు తెగబడ్డారని కాగా మరికొందరు అక్రమ బదలాయింపులకు పాల్పడ్డారన్నారు దీంతో గ్రామాల్లో భూవివాదాలు పెచ్చుమీరిపోయాయని హత్యలకు దారితీసిన సంఘటలు కూడా చోటుచేసుకున్నాయన్నారు దరణిలోని లోపాల కారణంగా రైతులు భూ యజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంతో రైతుల చిక్కులు తీరుతాయన్నారు పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు రైతులకు భూభారతి వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు రైతులకు సర్వరోగ నివారణిగా భూభారతి పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఎవరికైనా భూసంబంధ సమస్యలు ఉంటే ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు ఈ సదస్సులో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఉప తహసీల్దార్ రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్ తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి చింతల లక్ష్మారెడ్డి పోలు రాము పోలు రమేశ్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి తిరుపతిరెడ్డి పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఎల్లమ్మతల్లి బోనాల జాతర కు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎల్లమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి పార్టీ నాయకులు గుడిసె అయిలయ్య యాదవ్ ఆకుల సత్యం అమర్ యాస తిరుపతి విజయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు అనంతరం తాళ్ళపల్లి లావణ్య-శ్రీధర్ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.

## జూన్ 6న సబ్ జూనియర్ బాలుర హాకీ సెలక్షన్స్



**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జూన్ 6న ఉదయం 7 గంటలకు సబ్ జూనియర్ బాలుర హాకీ సెలక్షన్లు నిర్వహించనున్నట్లు కరీంనగర్ హాకీ అసోసియేషన్ ఇన్చార్జి సెక్రటరీ మహమ్మద్ తారీక్ అలీ జాయింట్ సెక్రటరీ టి శ్రీనివాస్ వెల్లడించారు సెలక్షన్స్‌లో పాల్గొనదలిచిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డు హాకీ ఇండియా ఐడి కార్డు జిరాక్స్ ప్రతులతో సహా హాజరు కావలసిందిగా సూచించారు సెలెక్ట్ అయ్యే క్రీడాకారులు జూన్ 9 నుంచి 11వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని వారు తెలిపారు.



## భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి**

**హుజురాబాద్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు బుధవారం హుజరాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నదని అన్నారు భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెన-ంవెంటనే పరిష్కరించాలని అన్నారు జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నామని భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు కనుకులగిద్ద గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు ప్రజలకు అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చారు స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు రెవెన్యూ సదస్సులో హెల్ప్ డెస్క్ రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు సమస్యల వారిగా అర్జీలను విభజించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు తహసిల్దార్ కనకయ్య రెవెన్యూ సిబ్బంది రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

**- హుజురాబాద్ ఏరియా ఆస్పత్రి సమస్యలపై కలెక్టర్ పమేలా సత్పతి ఆరా**

**హుజురాబాద్, ఆర్గాన్ న్యూస్, జూన్ 4:** హుజురాబాద్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు అనంతరం ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి అనంతరం వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు ప్రతిరోజు ఎన్ని ఓపీలు చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు ఆస్పత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో వైద్యులు ఉండి చికిత్సలు నిర్వహించాలని చెప్పారు ఆస్పత్రి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు వైద్యుల కొరత మంచినీటి సమస్యతోపాటు మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తలేరని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన కలెక్టర్ చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు తరలించాలని కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు మంచినీటి సమస్య వైద్యుల కొరతను త్వరలోనే తీరుస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు కలెక్టర్ వెంట జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి చంద్రశేఖర్ ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి నారాయణరెడ్డి వైద్యులు తదితరులు పాల్గొన్నారు



ఆర్గాన్ న్యూస్
10
తెలంగాణ
గురువారం
5 జూన్ 2025
www.organnews.in
organ.today@gmail.com
@organnews

## పాక్‌కు గూఢచర్యం కేసులో మరో యూట్యూబర్ అరెస్టు..



**న్యూఢిల్లీ :** పహల్గాంలో ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్ పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా పాక్‌కు గూఢచర్యం చేస్తున్న ఆరోపణలతో మరో యూట్యూబర్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రూపనగర్ జిల్లాలోని మహలాన్ గ్రామానికి చెందిన జస్బీర్ సింగ్ 'జాన్ మహల్' అనే పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్నాడు. ఇతడి ఛానెల్‌కు 1.1 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. నిందితుడికి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారి, ఐఎస్ఐకు పనిచేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న షకీర్ అలియాస్ జుట్ రాంధావాతో సంబంధాలు కొనసాగిస్తు న్నాడు. పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహీం అలియాస్ డానిష్‌తో కూడా టచ్‌లో ఉన్నాడు. ఇటీవల గూఢచర్యం కేసులో అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో ఇతడికి దగ్గరి సంబంధాలు ఉన్నట్లు తేలింది. డానిష్ ఆహ్వానం మేరకు దిల్లీలోని పాక్ రాయబార కార్యాల యంలో జరిగిన జాతీయ దినోత్సవానికి కూడా సింగ్ హాజరయినట్లు గుర్తిం చాం. 2020, 21, 24లలో శత్రుదేశంలో ఇతడు పర్యటించాడు. నిందితుడికి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించగా.. దాయాది దేశానికి చెందిన అనేకమంది నంబర్లు బయటపడ్డాయి. జ్యోతి అరెస్టు నేపథ్యంలో వాటిని తొలగించేందుకు ప్రయత్నించాడనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నాం. కాగా.. పాక్‌కు గూఢచర్యం కేసులో పంజాబ్‌లో ఇప్పటివరకు ఏడుగురు అరెస్టు అయ్యారు. పాకిస్థాన్ నిఘా సంస్థలకు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా ఇటీవల అరెస్ట యిన సంగతి తెలిసిందే. 2023లో పాక్‌కు వెళ్లిన సమయంలో ఆమెకు డానిష్ తో పరిచయ-ఎమైంది. అనంతరం ఆమె ఆ దేశ గూఢచర్య సంస్థ ప్రతినిధులతో టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో జ్యోతి మల్హోత్రాకు ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లు, ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు పేర్కొన్నారు. అయితే, ఆమె పూర్తి స్పృహతోనే పాకిస్థానీ ఇంటెలిజెన్స్ అధికారులతో సంప్రదింపులు కొనసాగించిందని అన్నారు.

## నర్సు తప్పుడు ఇంజెక్షన్..

### ఆరుగురు రోగులు మృతి



**సిమిలిగుడ:** వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఆరునిండు ప్రాణాలను బలితీసుకుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నర్సు తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వడంతో వారు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా కేంద్రంలో గల సాహిద్ లక్ష్మణ్ నాయక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఈ ఆసుపత్రిలోని ఐసీయూ, సర్జికల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులు నిన్న రాత్రి వేళ గంటల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయారు. వీరు మరణించడానికి కొన్ని నిమిషాల ముందు ఆసుపత్రి సిబ్బంది వీరికి రెండో రౌండ్ ఇంజెక్షన్లు వేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. "అర్ధరాత్రి సమయంలో ఓ నర్సు వచ్చి మా పక్కన ఉన్న ముగ్గురు రోగులకు ఇంజెక్షన్ ఇచ్చారు. మా సోదరికి కూడా అలాంటి సూది మందే వేశారు. ఆ తర్వాత కొన్ని క్షణాలకే ఆమె నొప్పితో విలవిల్లాడిపోయింది. డాక్టర్ వచ్చి చెక్ చేసేలోపే ప్రాణాలు కోల్పోయింది" అని ఓ మృతురాలి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆందోళన కొనసాగుతుండగానే.. బుధవారం ఉదయం కూడా ఐసీయూలో చికిత్స పొందుతున్న మరో రోగికి ఇంజెక్షన్ ఇచ్చారు. కాసేపటికే ఆ రోగి కూడా ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 6కు చేరింది. చనిపోయిన రోగులంతా ఈ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నా రని, సర్జరీ తర్వాత వారి ఆరోగ్యం మెరుగ్గానే ఉందని మృతుల కుటుంబసభ్యులు తెలిపారు. ఎప్పుడైతే ఇంజెక్షన్ డోసు ఇచ్చారో.. ఆ తర్వాతే వారి ఆరోగ్యం ఉన్నట్టుండి క్షీణించిందని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి సిబ్బందిపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోస్టుమార్టం తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం ఇంకా స్పందించ లేదు. మరోవైపు, కాంగ్రెస్ నేతలు వైద్య కళాశాల వద్ద ధర్నాకు దిగారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై దర్యాప్తు జరిపిస్తామని కోరాపుట్ జిల్లా కలెక్టర్ వి.కీర్తి వాసన్ విలేకరులకు తెలిపారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం సహాయం కోరుతామన్నారు.



## భారత్ దౌత్య యుద్ధం..

### మలేసియాలో పాక్ పాచిక పారలేదు..

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ప్రాయోజిక తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలు ఆయా దేశాల్లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. భారత్ చేస్తోన్న ఈ ప్రయత్నాలను అడ్డుకునేందుకు దాయాది పన్నిన కుయుక్తులకు ఎదురుదెబ్బ తగిలింది. జనతాదళ్(యూ)కు చెందిన పార్లమెంటు సభ్యుడు సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష దౌత్య ప్రతినిధి బృందం మలేసియాలో నిర్వహించాలనుకున్న కార్యక్రమాలన్నింటిని రద్దు చేయాలంటూ పాక్ చేసిన అభ్యర్థనను పట్టించుకోలేదు. ప్రణాళిక ప్రకారం సంజయ్ బృందం పాల్గొనాలనుకున్న 10 కార్యక్రమాల రద్దు కోసం పాక్ ఎంబసీ మలేసియా ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమయంలో మతం అంశాన్ని ముందుపెట్టింది. "మనవి ఇస్లాం దేశాలు. భారత ప్రతినిధుల మాటలు వినకండి. ఆ దేశ బృందం కార్యక్రమాలను రద్దు చేయండి" అని అభ్యర్థించింది. దీంతోపాటు కశ్మీర్ అంశం ఐక్యరాజ్యసమితి పరిశీలనలో ఉందని కొన్ని దేశాలను భారత్‌కు దూరం చేసే ప్రయత్నాలు చేసింది. కానీ మలేసియా మాత్రం ఇవేవీ పట్టించుకోలేదు. తమ దేశంలో భారత ఎంపీలు కార్యక్రమాలు ఏర్పాటుచేసుకోవడానికి అనుమతించింది. దాంతో మన బృందం పాక్ ప్రేరేపిత తీవ్రవాదంపై అక్కడి ప్రభుత్వానికి అవగాహన కల్పించడంతోపాటు భారత్ తీసుకుంటున్న చర్యల్నీ వివరించింది. ఆ సమావేశాల దృశ్యాలను సంజయ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. మలేసియాతో పాటు జపాన్, దక్షిణ కొరియా, ఇండోనేసియా, సింగపూర్‌లలో ఈ బృందం పర్యటిస్తోంది.

# 2027లో జనగణన ప్రారంభం

### కేంద్రం వెల్లడి



**దిల్లీ:** దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెర పడే సమయం ఆసన్నమైంది. జనగణనకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి.

**రెండు దశల్లో లెక్కింపు..**

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

## పాక్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణసాయం

### తీవ్రంగా ఖండించిన భారత్



పాకిస్థాన్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. పాక్ సైనిక వ్యయం కోసం నిధులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. జూన్ 3న ఈ ప్యాకేజీకి ఆమోదం లభించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది. ఆ నేపథ్యంలో రెండుదేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని భారత ప్రభుత్వం కోరిన సంగతి తెలిసిందే.

# ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు..

### ఈ ఆర్థిక సంవత్సరంలోనే అందజేయనున్న బ్రిటన్



ఇటీవల రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడడంతో మాస్కోకు చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమయిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కీవ్‌కు భారీ సంఖ్యలో డ్రోన్‌లను సరఫరా చేయడానికి బ్రిటన్ ముందుకువచ్చింది. 2026 ఏప్రిల్ నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని హామీ ఇచ్చింది. ఆ దేశానికి ఇచ్చే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది. స్వతంత్రంగా ఉత్పత్తి చేసిన స్ట్రాటజిక్ డిఫెన్స్ రివ్యూను బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించింది. రష్యన్ దురాక్రమణతో సహా ఉద్భవిస్తున్న మరిన్ని ముప్పులను ఎదుర్కోవడానికి కీవ్‌కు మిలిటరీ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. బ్రస్సెల్స్‌లో నిర్వహించనున్న 50 దేశాల ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశంలో బ్రిటన్ రక్షణ కార్యదర్శి జాన్ హీలీ ఈ ప్రకటన చేయనున్నారు. రష్యా వద్ద అపారమైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేకపోవడంతో కీవ్‌ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా చేసే క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. వీటితో తాజాగా రష్యాలోని అనేక ప్రాంతాల్లో భారీ దాడులకు పాల్పడింది. గతంలోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు ఉక్రెయిన్ వీటిని ప్రయోగించింది. భవిష్యత్తులో రష్యా ఆక్రమణలను ఎదుర్కోవడానికి మరిన్ని డ్రోన్లు సరఫరా చేయాలని మిత్ర దేశాలను కోరింది. మాస్కో కీవ్‌పై భీకర దాడులకు పాల్పడుతుండడంతో.. రష్యా దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకోవడానికి పలు పశ్చిమ దేశాలు, బ్రిటన్, అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీ చేస్తున్నాయి.

## వారిని కించపరిచే హక్కు మీకు లేదు: రాహుల్‌పై హైకోర్టు మండిపాటు

**దిల్లీ:** కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో భారత ఆర్మీని ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాహుల్‌కు చురకలు అంటించింది. మన సైన్యాన్ని కించపరిచేలా మాట్లాడే హక్కు లేదని పేర్కొంది. దేశంలో భారత జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ.. "దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూగాన్ని చైనా స్వాధీనం చేసుకుంది. కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న వారు దాని గురించి ఒక్క ప్రశ్న కూడా అడగరు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదు. ఇది నిజం కాదా..? ఇదంతా యావత్ దేశం గమనిస్తోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో రాహుల్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దేశ సైన్యాన్ని అవమానించేలా మాట్లాడారని ఆరోపిస్తూ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కల్పించింది. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, వాక్ స్వాతంత్ర్యాని కి కొన్ని పరిమితులు ఉన్నాయి. దేశ సైనికులను కించపరిచే హక్కు ఎవరికీ లేదు" అని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

## పాక్‌కు ఎప్పుడూ ఎదురుదెబ్బలే

### తమ పరాభవాలు బయటపెట్టిన బిలావల్ భుట్టో



**పాకిస్థాన్ :** అంతర్జాతీయ వేదికలపై తమ దేశానికి తగిలిన ఎదురుదెబ్బల గురించి స్వయంగా పాక్ నేత బిలావల్ భుట్టో వెల్లడించారు. కశ్మీర్ అంశాన్ని ఐరాసలో లేవనెత్తేందుకు చేసిన ప్రయత్నాలకు ఫలితం దక్కలేదని వాపోయారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన భారత అఖిలపక్షం తరహాలో పాక్ కూడా తన విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఆధ్వర్యంలో ఓ ఎంపీల బృందాన్ని ఏర్పాటుచేసింది. వీరిని అమెరికా పంపగా, ఆ పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లోని ఐరాస కేంద్ర కార్యాలయంలో భుట్టో మాట్లాడారు. "కశ్మీర్ అంశానికి సంబంధించినంతవరకు మనం ఎదుర్కొంటున్న అడ్డంకులు ఇప్పటికీ ఉన్నాయి. దీంతోపాటు ఇతర వేదికలపై ఎదురుదెబ్బలు తగిలాయి" అని వ్యాఖ్యానించారు. "రెండు అణ్వస్త్ర దేశాల మధ్య వివాదాల పరిష్కార వ్యవస్థను తీసుకురా వడం అసాధ్యం. మా రెండు దేశాలకు చెందిన నిఘాసంస్థలు ఐఎస్ఐ, రా.. కలిసి కూర్చొని, ఈ ఉగ్రవాద శక్తులపై పోరా టం కోసం కలిసి పని చేస్తే, ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గిపోతా యని నేను భావిస్తున్నాను" అని మాట్లాడారు. రెండు దేశాల మధ్య నిరంతర ఘర్షణ విద్రోహశక్తులను బలోపేతం చేస్తుం దని ఆందోళన వ్యక్తంచేయడం గమనార్హం. నిత్యం ఉగ్రవాదా న్ని ఎగదోసే ఆ దేశం నీతులు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగి స్తోం ది. గతంలోనూ తన దేశం గురించి ఆయన వాస్తవాలు బయ టపెట్టారు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజ మేనంటూ ఇటీవల వెల్లడించారు. "పాకిస్థాన్‌కు గతం ఉం దనేది రహస్యం కాదని నేను భావిస్తున్నా. ఫలితంగా మనం బాధపడ్డాం. పాకిస్థాన్ నష్టపోయింది. ఆ పరిణామాల నుంచి పాఠా లు నేర్చుకున్నాం. ఈ సమస్య పరిష్కారానికి అంతర్గత సంస్క రణలు చేపట్టాం. పాకిస్థాన్ తీవ్రవాద చరిత్ర తిరస్కరిం చలేని ది. అయితే, అది ముగిసిన అధ్యాయం. అది మన చరిత్రలో ఒక దురదృష్ట భాగం" అని స్థానిక మీడియాతో భుట్టో వెల్లడించారు.



## జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు : కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ :** జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆ రోజు ఉదయం 11లకు రాజ్యసభ, లోక్‌సభ సమావేశమవుతాయని వెల్లడించారు. ఈ సమావేశ తేదీలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంట్ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఓ పక్క విపక్షాలు ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశ పర్చాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రిజిజు స్పందిస్తూ.. వర్షాకాల సమావేశాల్లో అన్ని అంశాలను పార్లమెంట్ నిబంధనల ప్రకారం చర్చిస్తామని చెప్పారు. ఇక ఆపరేషన్ సిందూర్ తదితర అంశాలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంగళవారం ఇండియా కూటమికి చెందిన 16 ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశాయి. దీనిపై దిల్లీలో జరిగిన కూటమి సమావేశంలో కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, దీపేందర్ హుడా, తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఓబ్రియెన్, రాష్ట్రీయ జనతాదళ్ నేత మనోజ్ ఝా, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్‌గోపాల్ యాదవ్, శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ సహా పలు పార్టీల నేతలు పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ సమావేశంలో పాల్గొనకపోయినా ప్రత్యేక సమావేశం కోసం ప్రధానికి విడిగా లేఖ రాయనున్నట్లు వెల్లడించింది. బడ్జెట్ సమావేశాలు ఈ ఏడాది జనవరి 31న మొదలై.. ఏప్రిల్ 4న ముగిసిన విషయం తెలిసిందే.



## జర్మనీలో బయటపడ్డ రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబులు

**జర్మనీ :** జర్మనీలోని కొలోన్ నగరంలో రెండో ప్రపంచ యుద్ధం సమయంలోని మూడు బాంబులను కనుగొన్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. దీంతో అప్రమత్తమయిన అధికారులు బాంబులు ఉన్న ప్రాంతానికి సమీపంలోని 20వేల మందికి పైగా ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించారు. వారికి నగరానికి సమీపంలోని పలు చర్చిలు, క్రీడా మైదానాల్లో ఆశ్రయం కల్పించినట్టు పేర్కొన్నారు. కొలోన్ నగరానికి కొంత కాలం పాటు రవాణా మార్గాలు కూడా మూసివేసినట్టు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నగరవ్యాప్తంగా అంబులెన్సులు, భద్రతా బలగాలను మోహరించామన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీపై వేసిన బాంబుల్లో పేలని మూడు బాంబులను సోమవారం గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా తయారు చేసినట్లుగా భావిస్తున్నారు. వీటిలో రెండు బాంబుల బరువు చెరో 1,000 కిలోలు ఉండగా.. మరొకటి 500 కిలోలు ఉన్నట్లు గుర్తించామన్నారు. బాంబులను నిర్వీర్యం చేయడానికి ప్రత్యేక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతానికి 1,000 మీటర్ల వరకు డేంజర్ జోన్‌గా ప్రకటించామన్నారు. ప్రమాదవశాత్తు ఈ బాంబులు పేలితే..కిలో మీటర్ల మేర తీవ్ర ప్రభావం ఉంటుందని తెలిపారు. 1939లో పోలాండ్‌పై జర్మనీ దాడితో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హిట్లర్ ఆధ్వర్యంలోని నాజీ సేనలను అణచివేసేందుకు అమెరికా, బ్రిటన్ దళాలు.. జర్మనీపై వేలకొద్ది బాంబులు వేశాయి. ఇప్పటికీ జర్మనీలో పెద్దసంఖ్యలో పేలని బాంబులు అప్పుడప్పుడు బయటపడుతుంటాయి. 2017లో ఫ్రాంక్‌ఫర్ట్‌లో 1.4 టన్నుల బాంబు లభ్యమైంది. 2024లో 31 బాంబులను కనుగొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్ నగరాలపై 1.5 మిలియన్ బాంబులు వేయగా..వాటిలో 20శాతం బాంబులు పేలకుండా అలాగే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

## అమెరికా న్యూక్లియర్ డీల్‌పై ఖమేనీ విమర్శలు



**ఇరాన్ :** ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించుకోవ డంతో ఈ విషయంలో తొలి అడుగు పడింది. కాగా అణుఒప్పందంపై యూఎస్ నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనను ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శించారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానిం చారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు ఉన్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని.. మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయి చాపాల్సి వస్తుందని ఖమేనీ అన్నారు. అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు మాత్రం పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి ఎటువంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరాన్ తన చుట్టు పక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటుచేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియరాలేదు. ఇరుదేశాల మధ్య ఇది విఫలమయితే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరోవైపు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇరాన్ అణ్వాయుధాలను అభివృ ద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు. దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని చర్చల్లో పాల్గొన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ పేర్కొన్నారు. న్యూక్లియర్ డీల్ కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామంటూ ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు చేయడానికి ఇజ్రాయెల్ కూడా ఎదురుచూస్తోందని అన్నారు. ఇరాన్‌తో గతంలో అణుఒప్పందం చేసుకున్న అమెరికా.. 2018లో ట్రంప్ హయాంలోనే దానినుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

# విజయోత్సవం.. విషాదం

- ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో అపశృతి
- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి.. 50మందికి గాయాలు
- భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
- కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు
- బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి




బెంగళూరు, జూన్ 4 : బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో విషాదం చోటు చేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్న స్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు. వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు–న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.





### ప్రముఖుల దిగ్భ్రాంతి

తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక ఘటనలో ఘటనలో మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

### బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..

ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.



## ఘనంగా క్రికెటర్ కుల్‌దీప్ యాదవ్ నిశ్చితార్థం

భారత స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ ఒక ఇంటివాడు కాబోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలైన వంశికను వివాహం చేసుకోబోతున్నాడు. వీరిద్దరి నిశ్చితార్థ వేడుక బుధవారం లఖ్‌నవూలో ఘనంగా జరిగింది. కొద్దిమంది స్నేహితులు, దగ్గరి బంధువులు సమక్షంలో కుల్‌దీప్, వంశిక ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు భారత యువ క్రికెటర్ రింకూ సింగ్ సహా పలువురు హాజరైనట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్ లఖ్‌నవూలోని శ్యామ్ నగర్‌కు చెందిన వంశిక ఎల్ఐసీలో పనిచేస్తున్నారు. కుల్‌దీప్‌తో ఆమెకు చిన్నప్పటి నుంచి ఉన్న స్నేహం కాస్త ప్రేమగా మారింది. తాజాగా వీరిద్దరికీ నిశ్చితార్థం జరగడంతో త్వరలో పెళ్లి బాజాబజంత్రీలు మోగనున్నాయి. త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌కు కుల్‌దీప్ ఎంపికైన విషయం తెలిసిందే.

## ఈ ట్రోఫీకి అందరికంటే ఎక్కువ అర్హుడు కోహ్లీనే : రజత్ పటీదార్




18 ఏళ్ల నిరీక్షణ అనంతరం ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఈసారి కొత్త కెప్టెన్‌గా వచ్చిన రజత్ పటీదార్.. ఆ జట్టు చిరకాల స్వప్నాన్ని సాకారం చేశాడు. దీంతో ఆర్సీబీ అభిమానులు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఇక జట్టు విజయంపై రజత్ పటీదార్ మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీని ఆకాశానికెత్తాడు. ఇది తనకు లభించిన గొప్ప అవకాశమని పేర్కొన్నాడు. "విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోవడానికి ఇది నాకు లభించిన గొప్ప అవకాశం. ఐపీఎల్‌లో ఈ ట్రోఫీని పొందడానికి ఇతరుల కంటే ఎక్కువగా విరాట్ కోహ్లీ అర్హుడు. ఎందుకంటే 18 సీజన్లుగా ఒకే ఫ్రాంచైజీకి అతడు ఆడుతున్నాడు" అని పటీదార్ అన్నాడు. "ఈ విజయం నాకు, విరాట్ కోహ్లీకి, మా జట్టు అభిమానులకు నిజంగా ఎంతో ప్రత్యేకం. అభిమానులు మాకు సంవత్సరాలుగా మద్దతు ఇస్తున్నారు. ఇక స్లో పిచ్‌పై 190 పరుగులు కూడా మంచి స్కోరే. ఓ సమయంలో ఈ పిచ్‌పై మా బ్యాటర్లు పరుగులు త్వరగా ఎందుకు చేయడం లేదన్న ప్రశ్నలు వచ్చాయి. అయితే.. ఆ తర్వాత పంజాబ్ కూడా ఈ పిచ్‌పై ఇబ్బంది పడింది. మా బౌలర్లు జట్టు ప్రణాళికలను చక్కగా అమలు చేశారు" అని పటీదార్ తెలిపాడు. ఇక రెండు వికెట్లు తీసి పంజాబ్‌ను నిలువరించిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కృనాల్ పాండ్య బౌలింగ్‌పై కూడా పటీదార్ ప్రశంసల వర్షం కురిపించాడు.





## రేట్ల కోత 0.25 శాతమా? 0.50శాతమా?

### మొదలైన ఆర్‌బీఐ సమీక్ష

**ముంబయి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశం బుధవారం ప్రారంభమైంది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం (జూన్ 6వ తేదీన) ప్రకటించనున్నారు. ఈ సమీక్షలో ముచ్చటగా మూడోసారి కీలక వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం 4 శాతం దిగువనే కొనసాగుతుండటం, అమెరికా టారిఫ్‌ల కారణంగా నెలకొన్న వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో వృద్ధికి ఊతమిచ్చేందుకు ఆర్‌బీఐ రేట్లను తగ్గించొచ్చని అంటున్నారు. గత రెండు సందర్భాల మాదిరిగానే ఈ సారి కూడా 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గించొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ, ఎస్‌బీఐ రీసెర్చ్ అధ్యయనం మాత్రం.. ఈ కోత 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తోంది. జూన్‌లోనే 'జంబో కట్'కు ఆర్‌బీఐ మొగ్గుచూపే అవకాశాలున్నట్లు చెబుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 0.25%, ఏప్రిల్‌లో 0.25% చొప్పున మొత్తంగా కీలక రెపో రేటును అరశాతం మేర ఆర్‌బీఐ తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో రెపో రేటు 6శాతానికి దిగొచ్చింది. ఇప్పుడు మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే.. ఈ క్యాలెండర్ సంవత్సరంలోనే రెపో రేటు ఒక శాతం మేర తగ్గినట్లు అవుతుంది. ఇప్పటికే ఆర్‌బీఐ నిర్ణయాలకు అనుగుణంగా రెపో అనుసంధానిత రుణ రేట్లను, ఎంసీఎల్ఆర్‌ను చాలా బ్యాంకులు తగ్గించాయి. మూడో సారి తగ్గింపు కొనసాగితే.. రుణ గ్రహీతలకు మరింత ఉపశమనం లభించినట్లు అవుతుంది. అంతేగాక, వినిమయం, పెట్టుబడులు కూడా పెరిగి.. ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### 24,600ఎగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే ట్రేడయ్యాయి. దీంతో వరుసగా మూడు రోజులు నష్టాల్లో ముగిసిన సూచీలకు నేడు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 80,777.65 పాయింట్ల (క్రితం ముగింపు 80,737.51) వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీ ఇంట్రాడేలో 80,705.18– 81,087.29 మధ్య కదలాడింది. ప్రధాన షేర్లలో కొనుగోళ్ల తో రాణించిన సూచీ చివరకు 260 పాయింట్ల లాభంతో 80,998 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,644.25 వద్ద గరిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 77 పాయింట్ల లాభంతో 24,620.20 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్‌ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టైటాన్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.93 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,387 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### లిస్టింగ్‌లు ఇవే..

ప్రధాన బోర్డు నుంచి వచ్చిన స్కోడా ట్యూబ్స్ ఐపీఓకు షేర్లు నేడు స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర 140 కాగా ఆ ధర వద్దే షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇంట్రాడేలో 5 శాతం షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్లు 5 శాతం లాభంతో రూ.147 వద్ద ముగిశాయి. ఎస్ఎంఈ విభాగం నుంచి వచ్చిన నెప్ట్యూన్ పెట్రోకెమికల్ షేర్లు నేడు దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 9 శాతం ప్రీమియంతో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.122 కాగా ఎన్ఎస్ఈలో రూ.132.75 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టాయి. ఇంట్రాడేలో రాణించిన షేర్లు మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో 14 శాతం లాభంతో రూ.139 వద్ద ముగిశాయి.

## భారత్ పొరుగుదేశాలకు ఎఫ్‌డీఐ విషయంలో ఎలాంటి మార్పుల్లేవ్




భారత్‌తో సరిహద్దులు పంచుకుంటున్న దేశాలకు సంబంధిం చి విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టతనిచ్చింది. ఈ పెట్టుబడులకు సంబంధించి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని సంబంధిత అధికారిక వర్గాలు వెల్లడించాయి. చైనా నుంచి ఎఫ్‌డీఐ దరఖాస్తులను ఎలాంటి పరిశీలన లేకుండానే అనుమతిస్తున్నారంటూ వార్తలు వస్తోన్న వేళ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఈ మేరకు స్పందించాయి. భారత్‌తో భూ సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి పెట్టుబడులకు సంబంధించి 2020లో కేంద్రం ఓ నోట్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం.. ఆయా దేశాల పెట్టుబడిదారులు ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టేలా షరతు విధించింది. భారత్‌తో భూ సరిహద్దు పంచు కుంటున్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్‌లకు సమానంగా వర్తిస్తుందని నోట్‌లో పేర్కొంది. ఈ దేశాల నుంచి వచ్చే అన్ని ఎఫ్‌డీఐ ప్రతిపాద నల పరిశీలన, అనుమతుల మంజూరు అంతా ఒకే ప్రక్రియ లో జరుగుతుందని తెలిపింది. ఈ నోట్ విడుదల చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఎఫ్‌డీఐలో ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం పెట్టుబడుల విషయంలో ఎలాంటి మార్పుల్లేవని సమాచారం. విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు హోం కార్యదర్శి నేతృత్వంలోని మంత్రిత్వ కమిటీ బాధ్యత వహిస్తోంది.

### ఆదిత్య బిర్లా ఫ్యాషన్ నుంచి ఫ్లిప్‌కార్ట్ బయటకు..

ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ విభాగం ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ నుంచి నిష్క్రమించింది. బుధవారం ఫ్లిప్‌కార్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆ సంస్థలోని మొత్తం 6 శాతం వాటాలను బ్లాక్ డీల్స్‌లో విక్రయించింది. దీంతో ఆ సంస్థ షేర్లు ఒక దశలో 11శాతం పతనం అయి రూ.76.94 వద్దకు చేరాయి. ఆ తర్వాత కోలుకొని మధ్యాహ్నం 1.34 గంటల సమయంలో 8.64శాతం నష్టంతో రూ.77.36 వద్ద కొనసాగుతున్నాయి. అమెరికాకు చెందిన వాల్‌మార్ట్ గ్రూప్‌లో ఫ్లిప్‌కార్ట్ భాగం. దాని అనుబంధ సంస్థే ఫ్లిప్‌కార్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్. ఈ సంస్థ తాజాగా జరిపిన బ్లాక్ డీల్స్‌లో 7.31 కోట్ల వాటాలను ఒక్కో దానిని రూ.79.50 ధర వద్ద విక్రయించింది. నిన్న ఏబీఎఫ్ఆర్ఎల్ షేర్లు ముగిసిన రూ.86 ధర కంటే ఇది 7.6శాతం తక్కువ. ఈ డీల్ బుక్ రన్నర్‌గా గోల్డ్‌మన్‌సాక్స్ వ్యవహరించింది. ఈ డీల్ కోసం ఎటువంటి కొత్త షేర్లు జారీ కాలేదు. అక్టోబర్ 2020న ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ నుంచి రూ.1,500 కోట్లు సమీకరించింది. ఏబీఎఫ్ఆర్ఎల్ గత నెల రూ.23.55 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే సీజన్‌లోని రూ.266.36 కోట్ల నష్టంతో పోలిస్తే.. బాగా తగ్గినట్లే. కార్యకలాపాల నుంచి లభించే ఆదాయం కూడా బాగా పెరిగి.. రూ.1,719 కోట్లు లభించింది. ప్రస్తుతం ఏబీఎఫ్ఆర్ఎల్ వద్ద పాంటలూన్స్, వాన్ హ్యూసెన్, లూయిస్‌ఫిలిప్ వంటి బ్రాండ్లు ఉన్నాయి.

## వివాదాల పరిష్కారానికి డబ్ల్యూటీఓలో బలమైన యంత్రాంగం: పీయూష్ గోయల్



**సుంకాలతో** సంబంధం లేకుండా ఎదురవుతున్న వాణిజ్య పరమైన అడ్డంకులను తొలగించాలని ప్రపంచ వాణిజ్య సంస్థకు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. అసమాన వాణిజ్య విధానాలను సరిదిద్దాలని, బలమైన వివాద పరిష్కార వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు. తక్కువ అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గత మంత్రివర్గ సమావేశాల్లో ముగింపు దశకు వచ్చిన అంశాలపై డబ్ల్యూటీఓ దృష్టిసారించాలని సూచించారు. వాణిజ్యేతర అడ్డంకులను అరికట్టడం, వివాదాలకు కచ్చితమైన పరిష్కారం కోసం డబ్ల్యూటీఓలో బలమైన వ్యవస్థను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని గోయల్ అన్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, ఫ్రాన్స్, నైజీరియాతో పాటు 25 దేశాల మంత్రులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న గోయల్ ఈ వ్యాఖ్యలు చేశారు. డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ న్గోజీ ఒకోంజో–ఇవిమా కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయ సమస్యలు, మత్స్య సంపద క్షీణత ఇలా అనేక విషయాల్ని ఈ సమావేశంలో చర్చించారు.

ఆర్గాన్ న్యూస్
సినిమా / CINEMA
www. organnews.in
organ.today@gmail.com
@organnews



# దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సిరీస్

## పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజెంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.

# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

## పారితోషికంలో సగం రిటర్న్

సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.




# హార్డ్‌డిస్క్ ఇంకా నా చేతికి రాలేదు : మంచు విష్ణు

'కన్నప్ప' చిత్రం హార్డ్‌డిస్క్ మాయంపై కథానాయకుడు మంచు విష్ణు మరోసారి స్పందించారు. ఇంకా అది తన చేతికి రాలేదని తెలిపారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు దీని గురించి మాట్లాడారు. ఇంత గొప్ప సినిమా పూర్తి చేశానంటే అది శివలీల అని అన్నారు. "ముంబయిలో ఉన్న 8 కంపెనీలు 'కన్నప్ప' వీఎఫ్ఎక్స్ పనులు చేస్తున్నాయి. వాటిలో ఒక కంపెనీ ఇక్కడ ఉన్న దానికి ఆన్‌లైన్‌లో కొంతభాగం పంపింది. అది క్లారిటీగా రాలేదు. దీంతో రెండోసారి అప్‌లోడ్ చేసి పంపింది. ముందుజాగ్రత్త కోసం వాళ్లు ఒక హార్డ్‌డిస్క్ కూడా పంపారు. నాన్నగారి ముగ్గురి పిల్లలకు సంబంధించి ఏ పార్సిల్ వచ్చినా ఆ ఇంటికే వస్తుంది. అక్కడ ఉండే మేనేజర్లు వచ్చిన పేరు బట్టి, ఎవరిది వాళ్లకు అందజేస్తారు. మా కంపెనీ జీఎస్టీ రిజిస్టర్ అడ్రస్ కూడా నాన్నగారి ఇంటిదే ఉంటుంది. అక్కడికి 'కన్నప్ప' పార్సిల్ వచ్చినప్పుడు రఘు అనే వ్యక్తి చరిత అనే ఆవిడకు దాన్ని తీసుకోమని చెప్పారట. ఆవిడ దాన్ని తీసుకొని వెళ్లిపోయారు. ఆ తర్వాత మాకు తెలిసిన విషయం ఏంటంటే.. వీళ్లిద్దరూ మనోజ్‌తో ఉంటారట. అక్కడ పని చేస్తారో.. లేదో మాకు తెలియదు. ఆయనతో ఉంటారని మాత్రం తెలిసింది. హార్డ్‌డిస్క్ కూడా అక్కడే ఉందని తెలిసింది. పోలీసు కంప్లైంట్ ఇచ్చాం. అప్పటికీ మధ్యవర్తితో చెప్పి పంపాము. అయినా ఇవ్వమన్నారు. దీంతో పోలీసులను ఆశ్రయించాం. పోలీసులకు మొత్తం వివరించాం. వాళ్లకు అంతా తెలుసు. వాళ్లు విచారణ చేసి పూర్తి వివరాలు చెబుతారు. ఇప్పటివరకూ ఇంకా హార్డ్‌డిస్క్ నా చేతికి రాలేదు. పాస్‌వర్డ్ ఉంది కాబట్టి సేఫ్ అనుకుంటున్నా. కానీ, ఏ పాస్‌వర్డ్ అయినా.. 99శాతం మాత్రమే సేఫ్. 100 శాతం సేఫ్ కాదు" అని తెలిపారు.




# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ

## లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు- సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.



# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

## నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్

అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే

## విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్



తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.




# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమ్రింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమ్రింగ్ చేయనున్నట్లు జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

Edited,Printed, Published and Owned by DHANDYALA RAVI KUMAR, Printed at Gayathri Printers, Plot no: 69 to 75, 4th Line, IDA, Khanapuram, Khammam -507002.Telangana.
EDITOR: DHANDYALA RAVI KUMAR. RNI NO: APTEL/2008/26868. Ph: 9848156178, mail: organ.today@gmail.com , website : www.organnews.in